
# విద్యార్థి వెలుగు

Volume II-Issue XI

November 2019




INSIDE

విశ్వాసి జీవితంలో మనస్సు పాత్ర

# ఆత్మీయ పోరాటము



అతిథి సంపాదకీయం

- సహో. ఆదం కుమార్
(వర్కింగ్ కమిటి కార్యదర్శి,
యు.ఇ.యస్.ఐ - టి.యస్).

# ఆత్మీయ పోరాటం

**"పోరాటం - ఆత్మీయ పోరాటం**
**చివరి శ్వాసవరకు ఈ పోరాటం ఆగదు**
**సాగిపోవుచున్నాను - సిలువను మోసికొని నా గమ్య స్థానానికి"**

అని యేసన్నగారు ఆత్మీయ పోరాటాన్ని పాట రూపంలో వ్రాసారు. యేసు ప్రభువును స్వంత రక్షకునిగా అంగీకరించిన ప్రతిఒక్కరు ఆత్మీయ పోరాటంలో ఉంటారు. చివరి శ్వాసవరకు ఈ పోరాటం ఆగిపోదు. అందరము ఆత్మీయ పోరాటంలో ఉన్నాము.

ప్రపంచంలో అనేక పోరాటాలు జరుగుతున్నాయి. కొన్ని పోరాటాలు కూడు, గుడ్డ మరియు గూడు కొరకు సాగుతున్నాయి. మరికొన్ని పోరాటాలు స్వాతంత్ర్యం కోసం జరుగుతున్నాయి. అయితే ఈ పోరాటం భిన్నమైనది. పరలోకం వెళ్ళే మార్గంలో శత్రువైన సాతానుతో జరిగే పోరాటమే ఆత్మీయ పోరాటం.

మారుమనస్సు పొందిన విశ్వాసికి భూమి మీద శత్రువులు ఉండరు. మనకు ఒకే ఒక్క శత్రువు సాతాను. జీవితంలో తుఫానులాంటి సమస్యలు వస్తే, సమస్యలలో కృంగిపోము, సమస్యకు కారణమైన వ్యక్తులను శత్రువులుగా భావించంగాని సమస్యకు మూల కారణం సాతాను అని గుర్తించి సాతానుతోనే యుద్ధం చేస్తాము. ఆత్మీయ పోరాటంలో విజయం సాధించాలంటే

1. యుద్ధం ఎవరితో చెయ్యాలో తెలుసుకోవాలి. 2. యుద్ధమునకు సిద్ధం కావాలి. 3. యుద్ధ సామాగ్రి సిద్ధం చేసుకోవాలి.

**I. యుద్ధం ఎవరితో చెయ్యాలో తెలుసుకోవాలి**

ఆత్మసంబంధులు, యుద్ధం సాతానుతో వాని అనుచరులతో చెయ్యాలి గాని మనుష్యులతో కాదు. ఇ.యు మరియు ఇ.జి.యఫ్ వారిలో అపార్థాలు జరుగుతున్నాయా? ఒకరి మాట ఒకరు వినడం లేదా? మీ సహవాసంలో గొడవలు జరుగుతున్నాయా? నీవు చేయాల్సిన పని ఒక్కటే.

a. మెలకువగా వుండాలి - 1పేతురు 5:8 b. అపవాది శక్తులతో పోరాడాలి - ఎఫెస్సీ 6:12

మెలకువగా ఉండి ప్రార్థించాలి (నీవు పోరాడవల్సింది తోటి విశ్వాసులతో కాదు). అపవాది శక్తులతో ప్రార్థనలో పోరాడాలి. నీవు ఆత్మసంబంధిగా గెలవాలంటే ప్రార్థనలో ఎక్కువ సమయం గడపాలి. నీకు సమస్యలు ఎక్కువైతే నీవు ఎక్కువగా ప్రార్థన గదిలో గడపాలి. శత్రువును బంధించాలి.

**II. యుద్ధం చేసేవారు సిద్ధపాటు కలిగి ఉండాలి**

మొదట శత్రువును గుర్తించి యుద్ధానికి సిద్ధం కావాలి. అపవాది ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచున్నాడు. సిద్ధపాటు కలిగి నిన్ను రక్షించుకోవాలి. నీ కుటుంబాన్ని రక్షించుకోవాలి, నీ ఇ.యు, ఇ.జి.యఫ్ లను రక్షించుకోవాలి.

a. శ్రమను సహించాలి - 2పేతురు 2:3. క్రీస్తు యొక్క మంచి సైనికుడు శ్రమను సహించాలి.

b. జీవన వ్యాపారంలో చిక్కుకోకూడదు - 2 తిమో 2:4

ఆత్మీయ యాత్రలో విజయం సాధించాలంటే ఈ లోకంలో చిక్కుకోకూడదు. లోకంలో శరీరాశ, నేత్రాశ మరియు జీవపుడంబం ఉంటాయి. లోకం కొరకు కాక దేవుని కొరకు జీవించాలి.

c. మితముగా ఉండాలి - 1కోరింథీ 9:25 అన్ని విషయములలో మితముగా ఉండుము.

**III. యుద్ధ సామాగ్రి**

శత్రువులను బట్టి యుద్ధ సామాగ్రి వాడాలి. ఆకాశంలో యుద్ధమైతే ఎయిర్‌క్రాఫ్ట్‌లో యుద్ధ సామాగ్రి వాడుతాము. యుద్ధం నీటిలో అయితే సబ్‌మెరైన్స్ వాడుతాము. ఆత్మీయ పోరాటంలో కూడ ప్రత్యేకమైన యుద్ధ సామాగ్రి వాడాలి.

a. ఎఫెసీ 6:12-17. b. గొర్రెపిల్ల రక్తం - ప్రకటన 12:11.

మనలను ప్రభువు పిలిచింది ఆత్మీయ పోరాటంలో గెలవడానికే గాని ఓడిపోవడానికి కాదు సుమా! మన ఇ.యు, ఇ.జి.యఫ్‌లలో ఆత్మీయ యాత్రలో గెలవడానికి ఒకరికొకరు సహకరించుకుందాం...

చేయి చేయి కలిపి - దేవుని పని చేద్దాం... మనస్సు మనస్సు - కలిపి మరలా ప్రార్థిద్దాం.

సాతాను చేతిలో బందీలుగా ఉన్న- విద్యార్థులను - బయటకు తీసుకువద్దాం, పరలోక పౌరులుగా - పౌరుషంతో బ్రతుకుదాం- ఆత్మీయ యుద్ధంలో - అలుపెరుగని యోధులుగా అలసట నొందక - **ఆనందముతో ముందుకు వెళదాం!**

**November 2019**
**VIDYARTHI VELUGU**
A publication of the UESI-TS Publication Trust

# contents


1. ఆత్మీయ పోరాటం 4
2. విశ్వాసి జీవితంలో మనస్సు పాత్ర 7
3. ఆత్మీయ యుద్ధం – విశ్వాసి విజయం 10
4. నా ఆత్మీయ పోరాటం 14
5. విద్యార్థులు కళాశాల ప్రాంగణాలలో, గ్రాడ్యుయేట్లు ఉద్యోగ ప్రదేశంలో సాక్ష్యాన్ని లేపడం 16
6. అల్బేనియా దేశపు చిన్న పుష్పం – మదర్ థెరీసా 22
6. కళాశాల కేంద్రాలు Vs కళాశాలల సంఖ్య 26
7. Armoor- Focus Area 29


## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor: Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.
Mr. David Bollampalli, Hyderabad.

## UESI-TS Account Details


Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura A/c. No.:**35233350086**
IFSC code: SBIN0007641
Kindly inform the office after depositing
Ph. 7386598974/ 8074042465

## V V & LITERATURE ACCOUNT DETAILS

Name – UESI PUBLICATION TRUST
A/C NO – 0624101037187
Bank – Canara Bank
Branch – East Maredpally,Secunderabad
IFSC – CNRB0000624
Kindly inform office or SMS after depositing amount to
Cell – 7386598974/ 8074042465
Note:This account is only for VV & Literature Purchases

**December: Incarnation**
Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com

# ఆలోచించు



"ప్రభువు మార్గము సిద్ధపరచుడి
ఆయన త్రోవలు సరాళము చేయుడి
పరలోకరాజ్యము సమీపించియున్నది"
పరిశుద్ధాత్మతో నిండిన ఆ స్వరం
పదే పదే ఘోషిస్తోంది అనుదినం

పాపక్షమాపణ, మారుమనస్సు నిమిత్తం
పొందాలి, ప్రజలంతా నీటి బాప్తిస్మం
ఫలించాలి, మంచి ఫలాలు నిరంతరం
పెట్టబడింది, గొడ్డలి చెట్లవేరులో

ఫలించని ప్రతిచెట్టు, వేయబడుతుంది అగ్నిలో
గళమెత్తి ప్రకటించాడు దేవుని వాక్కులను
గర్జించాడు, హేరోదు దుష్కార్యములను
నీతి కొరకు పొందాడు శిరచ్ఛేదనం
అతని పోరాటపటిమ అనిర్వచనీయం
అతని ధీరత్వం, దీనత్వం ఆచరణయోగ్యం

ఆయన చేట ఆయన చేతిలో ఉంది
తన కళ్ళమును శుభ్రం చేసే
ఘడియవచ్చింది
పొట్టును కాల్చివేసే సమయం
ఆసన్నమైంది
జనారణ్యంలో కేక వేసే వారిలో
నీవున్నావా?
ఆత్మీయ పోరాటంలో అలుపెరుగక
సాగిపోతున్నావా?

– డా. డి. మెర్సీ మోషే బాబు,
హైదరాబాద్.




# ఆత్మీయ పోరాటము

ఆయన మనలను (క్రైస్తవ విశ్వాసులు) అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్య నివాసులనుగా చేసెను (కొలస్సీ 1:13). మరణముయొక్క బలముగల వానిని అనగా అపవాదిని, యేసు క్రీస్తు తన మరణము ద్వారా నశింపజేయుట వలన ఇది సాధ్యమైనది (హెబ్రీ 2:14). అనగా మనము దేవుని సంబంధులము, లోకమంతయు దుష్టుని సంబంధమైనది (1యోహా 5:18). కాబట్టి క్రైస్తవ విశ్వాసులమైన మనమిప్పుడు సాతాను అధికారము క్రింద లేనప్పటికీ, వాడు మనలను దేవుని నుండి దూరపరచడానికి సదా ప్రయత్నిస్తూనే ఉంటాడు. అందుకే పాపముతో నిండిన ఈ లోకంలో జీవించడం నిరంతర పోరాటమే. విశ్వాస జీవితమంటే ఆత్మీయ పోరాటమే. చాలమంది విశ్వాసులకు ఈ విషయంలో సరైన అవగాహన లేదు. కొందరు ప్రతి సమస్య / కష్టాన్ని సాతానుతో ముడిపెడుతూ అధిక ప్రాధాన్యతనిస్తుంటే, మరి కొందరు దీనిని అసలు ఆత్మీయ విషయంగా పరిగణించరు. మనం అంగీకరించినా అంగీకరించకపోయినా మనం పోరాటంలో ఉన్నాం. ఇది వాస్తవం. గెలవడం, ఓడడం మనం తీసుకొనే నిర్ణయం మీద ఆధార పడుతుంది.

ఆత్మీయ పోరాటమంటే శత్రువును, వాని శోధనలను, పన్నాగాలను ఎదిరించి అధిగమించటం. మన వ్యక్తిగత జీవితాలలో, దేశాలలో దేవునిఉద్దేశ్యాలు నెరవేరకుండా 24/7 పనిచేయటమే సాతాను పరిచర్య. ఎక్కువమందిని నరకానికి పంపడమే వాడి ఉద్దేశ్యం. అందుకే మన వ్యక్తిగత జీవితాలలో, పరిచర్యలో అనేక సమస్యలను సృష్టించడంద్వారా తన పరిచర్య జరిగించుకుంటాడు. ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథము వరకు అనేక దృష్టాంతాలు బైబిల్‌లో లిఖించబడ్డాయి. దేవుని ప్రతినిధులుగా అంధకార శక్తులతో పోరాడే ఆధిక్యతను, కావలసిన శక్తిని దేవుడు మనకిచ్చాడు.

ఒక క్రైస్తవునికి ప్రధాన శత్రువులు లోకము, శరీరము, సాతాను. లోకము బాహ్య శత్రువైతే, శరీతము అంతర్గత శత్రువు. సాతాను ఈ రెండింటినీ ఉపయోగించుకొని విశ్వాసిని ఓడించాలని చూసే నరకానికి సంబంధించిన శత్రువు (infernal enemy). ఈ ముగ్గురు శత్రువులను ఎలా ఎదిరించి విజేతలుగా నిలవాలో చూద్దాం.

**లోకము (బాహ్య శత్రువు):**

లోకమనగా ప్రకృతి, మానవులు అనే అర్థాలున్నాయి. ప్రాకృతిక లోకం దేవునిచే నిర్మించబడి (అపో 17:24), చాలా మంచిదిగా ఉండెను (ఆది 1:31). ఇది మన శత్రువు కాదు. యోహా 3:16 లో చెప్పబడిన లోకం మానవాళిని సూచిస్తుంది. ఈ లోకమంతా దుష్టుని అధీనంలో ఉండి (1 యోహాను 5:18), లౌకికాత్మను (1కొరింథీ 2:12), లౌకిక జ్ఞానాన్ని (1కొరింథీ 2:6) కలిగియుంది. ఈ జ్ఞానాన్నిబట్టే పెడదారిపట్టి దేవుని ఎరుగక (1కొరింథీ 1:21), దైవికమైన ప్రతిదానిని వ్యతిరేకిస్తుంది.

మనమీ దుష్ట లోకంలో జీవిస్తున్నప్పటికీ ఈ లోక సంబంధులము కాము కనుక లోకము మనలను ద్వేషిస్తుంది (యోహాను 15:19; 17:14). దేవుడు సంపాదించుకొన్న ప్రజలము (ఎఫెసీ 1:14), పరలోక పౌరులము (ఫిలిప్పీ 3:20), ఇక్కడ యాత్రికులము, పరదేశులమైయుండి (1పేతురు 2:11), క్రీస్తు రాయబారులుగా ఈ లోకంలో జీవిస్తున్నాము (2కొరింథీ 5:20). లోకం తన అపారమైన ఆకర్షణశక్తితో విశ్వాసులను శోధిస్తూ తన

మార్గంలోకి తెచ్చుకోవాలని నిరంతరము ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దాసత్వంనుండి విమోచింపబడిన తరువాత అరణ్యప్రయాణంలో పరలోకపు మన్నాతో పోషించబడుతున్నప్పటికీ (నిర్గమ 16:15) తృప్తిచెందక ఐగుప్తులో ఉన్నపుడు తిన్న చేపలు, కీరకాయలు, దోసకాయలు, కూరాకులు, ఉల్లిపాయలు, తెల్లగడ్డలకు ఆశపడ్డారు. ప్రస్తుత దినాలలో ఈ ఆకర్షణలు మరింత ఎక్కువగా, బలంగా పనిచేస్తున్నాయి. అరచేతిలోనే సమస్తాన్ని చూపించే మొబైల్ ఫోన్ ఆత్మీయంగా పిల్లలైన విద్యార్థులనుండి సీనియర్ గ్రాడ్యుయేట్ల వరకు అందరినీ బానిసలను చేసుకుంటుంది. వీడియో గేమ్స్ చిన్న పిల్లలను కూడా వదలడం లేదు. అర్ధరాత్రి దాటాక కూడా ఆన్‌లైన్‌లో చురుకుగా ఉండేవారు కుటుంబానికి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాలి. గ్రాడ్యుయేట్లు తమ గురించేకాక తమ పిల్లల విషయంలో కూడా శ్రద్ధ వహించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఇకపోతే రోజు రోజుకు మారిపోతున్న లోకం పోకడలు, దిగజారి పోతున్న నైతిక విలువలు, విపరీతమైన వికృత సంబంధాలు లోకంలో సాతాను వాడుతున్న ఆయుధాలు. అప్రమత్తంగా లేకపోతే బలవంతులమనుకొంటున్న విశ్వాసులు సైతం సంసోను వలె పతనం కావలసిందే. ఇహలోక మాలిన్యం అంటుకోకుండా కాపాడుకోవాలన్నది దేవుని ఆజ్ఞ (యాకోబు 1:27). దేవుని చిత్తాన్ని చేయటం ద్వారా లోకాన్ని జయించగలం (1యోహాను 2:17).

**శరీరము (అంతర్గత శత్రువు):**

మన రెండవ శత్రువు మన శరీరమే. మానవుడు సృష్టించబడినపుడు దేవుని దృష్టికి చాలా మంచిదిగా ఉంది (ఆది 1:31). కానీ పాపం మానవుని పాడు చేసింది. నూతన సృష్టి (మారుమనసు) ద్వారా మానవుడు పాపపు శిక్షనుండి విడిపింపబడినప్పటికీ మానవునిలో పాప స్వభావం ఇంకా ఉంటుంది. 'శరీరము' (Flesh) బైబిల్‌లో అనేక అర్థాలతో వాడబడింది. మానవాళి (ఆది 6:1213,17; కీర్తన145:21; లూకా 3:6); వ్యక్తి మొత్తంగా (కీర్తన 56:4; యెషయా 40:6; మత్తయి19:5). యేసు క్రీస్తు మానవత్వము (యోహాను 1:14; 1తిమోతి 3:16; 1పేతురు 3:18). ప్రాచీన స్వభావము, దాని ఆశలు (రోమా 8:4,13; గలతి 5:6). మురికి/మాలిన్యము/అపరిశుద్ధత శరీరంలో భాగమే (2కొరింథీ 7:1), శరీరాశలు (2పేతురు 2:18; 1యోహాను 2:16); అందుకే పౌలు తన శరీరములో వేరొక నియమము ఉన్నట్లు రోమా 7:23లో చెబుతున్నాడు. విశ్వాసి జీవితంలో బలహీనమైనది, అశాశ్వతమైనది మానవ స్వభావమే (రోమా 6:19; గలతి 3:3; 6:8)

దీనినిబట్టి చూస్తే ప్రతి విశ్వాసిలో రెండు స్వభావాలున్నట్లు (ప్రాచీన, నవీన – కొలస్సీ 3:9,10) అర్థమవుతుంది. ఈ రెండింటి మధ్య పోరాటం జరుగుతుంటుంది. దీనినే మనం 'పవిత్రీకరణ సిద్ధాంతం' బోధించేటపుడు నల్ల పిల్లి – తెల్ల పిల్లి మధ్య జరిగే యుద్ధంతో పోల్చి చెబుతుంటాం. కాబట్టి విశ్వాసులంగా మనం శరీరాశలను నెరవేర్చుకొనే వారంగా (ఎఫెసీ 2:3) గాక ఆత్మననుసరించి నడుచుకొనే (గలతీ 5:24,25; రోమా 13:14) వారంగా ఉండాలి. శరీరానుసారమైన నడత ఒక విశ్వాసిని అపవిత్రపరుస్తుంది. ప్రతి పాపము ఆలోచనలోనుండే పుడుతుంది కాబట్టి మన ఆలోచనలను క్రీస్తుకు లోబడేలా (2కొరింథీ 10:5) చేయాలి. అంటే చెడు తలంపును మొగ్గ దశలోనే త్రుంచివేయటమే కాక మంచివాటిమీద మనసు లగ్నం చేయాలని బైబిల్ బోధిస్తుంది (ఫిలిప్పీ 4:8).

శరీరకార్యాల పట్టిక – జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి, గలతి 5:19–21 వచనాలలో ఇవ్వబడింది. ఇవి ప్రధానంగా ఒక వ్యక్తి జీవితంలో సెక్స్, మతము (దేవునితో సంబంధము), మానవ సంబంధాలను ప్రభావితం చేస్తాయి. ఇట్టి అంధకార క్రియలు నిష్ఫలమైనవి (ఎఫెసీ 5:11,12). కనుక మనం వీటిని విసర్జించి వెలుగు సంబంధమైన యుద్ధోపకరణములను ధరించుకొని శరీరేచ్ఛలను జయించాలి (రోమా 13:12–14). వీటిలో కొన్ని మన సహవాసాలలో కూడా ఉండటం వల్లనే మన పరిచర్య ద్వారా ఆశించినంత ఫలితాలు పొందడం లేదు. ఒక్క క్షణం ఆగి ఆత్మ పరిశీలన చేసుకొందాం. సారంలేని ఉప్పు వలన ఉపయోగంలేదు (మత్తయి 5:13).

**సాతాను (నరకాధిపతి):**

మనం ఎదుర్కొనవలసిన మూడవ శత్రువు. లోకాన్ని, శరీరాన్ని కూడా ఉపయోగించుకొంటూ నిరంతరం మనతో పోరాడే శత్రువే సాతాను. వ్యక్తిగత జీవితంలో, పరిచర్యలో మనకెదురయ్యే వ్యతిరేకత సాతాను ప్రణాళికలే. బైబిల్ సాతానును వివిధ రీతులుగా వర్ణించింది

– ఆయుధములు ధరించుకొన్న బలవంతుడు (లూకా 11:21), ఈ లోకాధికారి (యోహాను 14:30), ఈ యుగ సంబంధమైన దేవత (2కొరింథీ 4:4), వాయు మండల సంబంధమైన అధిపతి (ఎఫెసీ 2:2), గర్జించు సింహము (1పేతురు 5:8), వెలుగు దూత వేషం (2కొరింథీ 11:14), పాతాళపు దూత (ప్రకటన 9:11), సహోదరుల మీద నేరము మోపువాడు (ప్రకటన 12:10; యోబు 1:9–11) మొదలైనవి.

వాడు జీవించుచున్న గొప్ప శక్తి, దుష్ట మేధావి, క్రూరుడు, మోసకారి. ఏదెను వనంలో దేవునితో మంచి సహవాసంలో ఉన్న ఆదాము హవ్వలను చిన్న అనుమానంతో (ఆది 3:1) మోసగించాడు. యూదా ఇస్కరియోతులో ప్రవేశించి యేసు ప్రభువును పట్టించాడు (యోహాను 13:27). పౌలు థెస్సలోనీకయుల యొద్దకు వెళ్ళకుండా అభ్యంతర పరచాడు (1థెస్స 2:18). ఇలాంటివి ఎన్నెన్నో.

సాతాను కుతంత్రాలను తక్కువ అంచనా వేయకూడదు (2కొరింథీ 2:11). మన శరీరం (2కొరింథీ 12:7; లూకా 13:16), మన మనసు (2కొరింథీ 4:4) మీద దాడి చేస్తాడు. ఆలోచనా విధానాన్ని మార్చి వేస్తాడు (యోహాను 8:44), అబద్ధమాడేలా చేస్తాడు (అపో 5:3). సహవాసంలో అసూయలు, శ్రద్ధ లేకుండా చేయడం మొదలైన వాటిద్వారా ఐక్యత లేకుండా చేస్తాడు. మన స్వంత వారినే మనకు వ్యతిరేకంగా ఉపయోగించుకుంటాడు. ఎదిరించి గెలవడం తేలికైన విషయం కాదు. అందుకే సాతానునెదిరించుటకు దేవుడిచ్చే సర్వాంగకవచం అవసరం. ఆత్మీయ పోరాటంలో ఉన్నట్లు గుర్తించుటకు కొన్ని లక్షణాలు:

1. ఊహించని రీతిలో తీవ్రమైన శ్రమలు, నష్టాలు, కష్టాలు రావడం. యోబు 1,2
2. ప్రమాదము, వ్యాధి, మరణాపాయము. దానియేలు 6; యోహాను 10:10
3. ఎక్కువ శోధనలు, పాపమునకు లేదా తప్పు నిర్ణయాలు చేయటానికి ఆకర్షింపబడడం. మత్తయి 4:1–11
4. నిరాశ, నిస్పృహ, ఆందోళన, భయము మొదలైన భావాలు. ఏలియా (1రాజు 19)
5. గందరగోళం, అపరాధ భావన, ఆత్మలో తీవ్రత తగ్గిపోవటం మొదలైనవి. మనం గుర్తించలేనంత నెమ్మదిగా దేవునికి దూరంగా జరుగుతూ, కొన్నిసార్లు కృంగుదలకు లోనుకావచ్చు, ఆత్మహత్యకు కూడా పురికొల్పబడవచ్చు.

ఆత్మీయ పోరాటంలో విశ్వాసుల విజయానికి దేవుని ప్రణాళిక:

– పరిశుద్ధాత్మ దేవుడు మనకు వివేచనను, శక్తిని అనుగ్రహిస్తారు. అపో 1:8
– సర్వాంగకవచము. ఎఫెసీ 6:11–17
– ప్రార్థన. ఎఫెసీ 6:18
– పరిశుద్ధ లేఖనాలు. హెబ్రీ 4:12; 2తిమోతి 3;16
– స్తుతి శక్తి. 2దిన 20:22; అపో 16:25,26
– దేవునికి లోబడుట. యాకోబు 4:7
– యేసు రక్తము. ప్రకటన 12:11

విశ్వాస యాత్రలో సాగిపోతున్నపుడు అనేక పోరాటాలు, సాతాను దాడులు ఎదుర్కోవలసిన పరిస్థితులు వస్తాయి. శత్రువు మనపై విజయం సాధించకుండా ప్రభువు కాపాడగల సమర్థుడు. ఈ లోకంలో ఉన్న వానికంటే మనలో ఉన్నవాడు గొప్పవాడు (1యోహాను 4:4). మనమీ లోకంలో జీవించినంత కాలము ఆయన బలమైన రెక్కలచాటున సురక్షితంగా ఉంటాం కాబట్టి దేనికీ, ఎవరికీ భయపడవలసిన పనిలేదు. సార్వభౌముడైన దేవుని చేతిలో ఉన్నామని విశ్వసించాలి (యోహాను 10:29). అలాగని నిర్లక్ష్యంగా ఉండకూడదు. ప్రార్థనాత్మతో, అప్రమత్తతతో ఉంటూ శత్రువైన సాతానునెదిరించడానికి ఎల్లప్పుడూ సిద్ధపడి ఉండాలి. యుద్ధము యెహోవాదే, అంతిమ విజయం ఆయనదే. లోకానికి భయపడో, శరీరాశలకు లోబడో పాపంతో రాజీ పడితే సదాకాలము ఆయనతో ఏలే ఆధిక్యతను కోల్పోతాము.

ఆత్మీయ పోరాటంలేని విశ్వాసి ఎవరూ ఉండరు. అలా ఉన్నారంటే వారు పరిస్థితులతో రాజీపడైనా ఉండవచ్చు. లేదా వారి విశ్వాసం ప్రశ్నార్థకమే. బైబిల్ ఉదాహరణలే కాక మనలో అనేకమంది ఇలాంటి పోరాటాలు పోరాడిన వారు, పోరాడుతున్న వారు ఉన్నారు. ఈ పోరాటం శరీరంలో ఉన్నంతవరకు ఉండేదే. విజయానికున్న ఏకైక మార్గం ప్రభువుతో సన్నిహిత సహవాసం మాత్రమే. ఇది మరువకూడని మహత్తర సత్యం – మన పితరులు మనకందించిన మౌళిక విలువ.

## Reference:


1. Spiritual Warfare: Arise, Fight and Never Give Up! - John Abraham Godson
2. The Truth About Spiritual Warfare and Why It's Important to Pray -Matt Erickson
3. Signs You're in Spiritual Warfare and How to Fight It - Debbis McDaniel
4. Spiritual Warfar- Dr. Silas C. Nair



**– సహోదరి.వి. గౌరి కుమారి,** రిటైర్డ్ లెక్చరర్, తెనాలి.
(వీరు ప్రస్తుతం యు.ఇ.యస్.ఐ. నేషనల్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.)



– వాక్యానుసారం

# విశ్వాసి జీవితంలో మనస్సు పాత్ర

మానవుని సృష్టిలో దేవుడు అతనిని మూడు భాగములుగ నిర్మించినట్లు గుర్తించగలము, దేహము, ప్రాణము మరియు ఆత్మ. ఈ మూడు భాగములకు వాని వాని పాత్రలు కూడా వున్నాయి. శరీరము ఇహలోకముతోను, ప్రాణము అహంతోను, ఆత్మ దేవునితోను సంబంధం కలిగి వుంటాయి. ఆత్మ లేనప్పుడు శరీరములో ప్రాణము లేదు. ఆది కాండము 2:7లో "దేవుడు నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" అని వ్రాయబడింది. దేవుని జీవవాయువు (పరిశుద్ధాత్మ కాదు) మానవునిలో ప్రాణమును, మానవ ఆత్మను కలుగు చేసింది, ఆ విధంగా రెండు విధములైన జీవములకు దేవుని జీవవాయువు కారణమైంది. ఒకటి ఆత్మ సంబంధమైనది, రెండవది శరీర సంబంధమైనది. ఈ మానవ ఆత్మ నిత్యమైనది. ఆదాము పాపములో పడక ముందు మానవ ఆత్మకు ప్రాణమునకు మధ్య పోరాటము లేదు. ఒక దానితో ఒకటి కలిసి పనిచేసేవి, మూడు కలిసి ఏకత్వమును, ఐక్యతను ప్రదర్శించేవి. ప్రాణము – ఆత్మకును, శరీరమునకును మధ్య లింకు లాగ వుండేది. ప్రాణంలోనే మానవుని వ్యక్తిత్వంలో చాలా భాగం వుంటుంది. దైవిక లక్షణాలన్ని మానవ ఆత్మలో వుంటాయి. ప్రాణమే అతని ప్రతినిధిగా వుండి అతని లక్షణాలను బయలు పరుస్తుంది. ఈ ప్రాణములోనే అతని మనస్సు కూడా వుంటుంది. దేవుని గ్రంథములో 'హృదయము' అని ప్రస్తావింపబడినపుడు దాని అర్థము, మానవుని ప్రతి హేతుబద్ధమైన ఆలోచనలకు, భావోద్రేక పరమైన విషయములకు సంబంధించిన మానసిక, నైతిక ప్రక్రియ కేంద్రము. దీనిలో భావోద్రేకాలు, హేతువాదము (Reasoning), స్వచిత్తము కూడా (వున్నాయి) వుంటాయి.

మనము పాపములో పడకమునుపు ఆత్మయే మనలోని మూడు భాగములకు అధిపతిగా వుండేది. ఆత్మ ఏదైన చేయ్యాలనుకున్నప్పుడు దానిని ప్రాణమునకు తెలిపేది, ప్రాణము దానిని శరీరమునకు తెలియపరచి క్రియ జరిగించేది. మానవుడు పాపము చేసినపుడు ఈ దైవికక్రమము పాడైపోయింది. మానవుని ఆత్మ యజమానుని గాను, ప్రాణము గృహనిర్వాహకునిగాను, దేహము సేవకునిగాను ఉండవలసిన పరిస్థితి తారుమారై, ఆత్మ ఆధిపత్యము తొలగిపోయి ప్రాణము యొక్క ఆధిపత్యము వచ్చింది. ప్రాణములోని అహము చెడిపోయి పాపస్వభావముగా మారి మనస్సును తన స్వాధీనములోనికి తీసుకొని మానవుని ఏలుటకు ప్రారంభించింది. పాపస్వభావము మనస్సును, శరీరమును ఆవరించింది. మానవుడు దేవుని నుండి వేరైపోయాడు.

**సమకూర్చబడుట :**

పాపియైన మానవుడు, ఆత్మలో దేవునితో సంబంధం లేనివాడు, పాపస్వభావం ద్వార పరిపాలించబడు చున్నవాడు, తన శరీరంలోని ఆశలకు బానిసగా జీవించుచున్నవాడు, క్రీస్తు ప్రభువు వారు సిలువలో జరిగించిన పాపపరిహారకార్యంలోను, ఆయన పునరుత్థానంలోని పాపరహిత బలియాగం, దైవత్వం నమ్మి, పరిశుద్ధాత్మ ద్వారా దేవుని కృప చేత తాను పాపియని గుర్తించి, పశ్చాత్తాపంతో పాపము ద్వారా పోగొట్టుకొనిన దైవిక క్రమమును తిరిగి పొందగలడు. తద్వార ఆత్మ తిరిగి అధిపతిగాను, మనస్సు (ప్రాణము) గృహనిర్వాహకునిగాను, దేహము సేవకునిగాను చేయబడి సరిచేయబడతాడు, తిరిగి సమకూర్చబడతాడు.

**విశ్వాసి జీవితములో మనస్సు పాత్ర :**

**నూతన ప్రభుత్వము :**

ప్రభువు మారు మనస్సు పొందిన ప్రతి విశ్వాసిలో చేయు విడుదల కార్యము మౌళికంగ మనస్సులో జరుగుతుంది. చెడిన అహము లేక పాపస్వభావము యొక్క పరిపాలన క్రింద వున్న మానవ మనస్సును ఆత్మ దేవుడు విడిపించి తిరిగి మానవ ఆత్మను అధిపతిగా చేస్తాడు. కాని ఆత్మ దేవుడు మానవ మనస్సుపై బలవంతపు పరిపాలన చేయడు. మారు మనస్సు పొందిన విశ్వాసి 'మనస్సును' విడిపించి స్వేచ్ఛను అనుగ్రహిస్తాడు. మానవ మనస్సు

దేవుడనుగ్రహించిన స్వేచ్ఛను దేవుని ఆత్మ ప్రబోధము, దేవుని వాక్య పరిధి లోపల మాత్రమే అనుభవించగలడని గ్రహించాలి. మనస్సుకు కలిగిన స్వేచ్ఛను విశ్వాసి దుర్వినియోగ పరచకూడదు. 1 కొరింథీ 6:12 చెప్పబడినట్లు అన్ని చేయుటకు నాకు స్వాతంత్ర్యము కలదు కాని, అన్ని చేయదగినవి కావని, వివేచన కలిగి వుండాలి.

మనస్సునకు కలిగిన స్వేచ్ఛ విశ్వాసిని ఒక నిరంతర పోరాటానికి గురి చేస్తుంది. ఇప్పుడు విశ్వాసిలో తన పాత యజమాని కూడా నివసిస్తున్నాడన్న సత్యం గుర్తించాలి. కాని ఆ పాత యజమాని ప్రభుత్వాన్ని ఆత్మదేవుడు సిలువ కార్యం ద్వార నిరర్థకం చేసాడని గుర్తించాలి (రోమా 6:6). ఇప్పుడు స్థాపించబడిన నూతన యాజమాన్యమునకు అనగా దేవుని ఆత్మతో ఏకత్వము చెందిన మానవ ఆత్మకు (1 కొరింథీ :17) మనస్సు లోబడవలసిన ఆవశ్యకత ఎంతైన వుంది. అప్పుడు మాత్రమే దేవుడు జరిగించిన సత్యం (రోమా 6:14), "పాపము మీమీద ప్రభుత్వము చేయును" అనునది జీవితములో క్రియాపూర్వకంగా రుజువు కాగలదు.

**నూతన ప్రజలు :**

మారు మనస్సు అనుభవం మనస్సులోని మార్పును ప్రవర్తన రూపంలో బయట ప్రజలకు కనబడుతుంది కాని అంతరంగంలో ఆత్మలో జరుగు మార్పే అసలు కారణంగ గుర్తించాలి. దేవుని ఆత్మకు మానవుని ఆత్మకు తిరిగి సంబంధం ఏర్పడుట ద్వారా దేవుని జీవం మానవుని లోనికి ప్రవేశిస్తుంది. ప్రభువు నికోదేముతో పలికిన మాటలు మనము జ్ఞాపకము చేసికొనవచ్చును. "గాలి తనకిష్టమైన చోట విసరును. నీవు దాని శబ్దము విందువే కాని అది ఎక్కడి నుండి వచ్చునో ఎక్కడికి పోవునో నీకు తెలియదు," (యోహాను 3:8). విశ్వాసి మనస్సు ఇప్పుడు దేవుని రాజ్యముగా చేయబడుతుంది. దేవుని రాజ్యపాలన జరుగు ప్రక్రియను దేవుని వాక్యము ఆత్మానుసారముగా జీవించుట అని పేర్కొంటుంది. (రోమా 8:14)

విశ్వాసి దేవుని రాజ్య పరిపాలన క్రింద జీవించు వ్యక్తిగా వుండుట పూర్తిగ అతని మనస్సు ఆధీనంలోనే వుంటుంది. తన మనస్సులో లభించిన స్వేచ్ఛతో దేవుని పరిపాలనకు "లోబడినపుడు" దేవుని ఆత్మతో సహవాసము కలిగి యుండగలడు. ఈ సహవాసము ద్వార దేవునిలోని జీవము విశ్వాసిలోనికి ధారాళముగా ప్రవహించుటకు వీలవుతుంది (యోహాను 10:10). ఈ జీవము అతనిలో ఆత్మీయ ఎదుగుదలకు, ఆత్మ ఫలము ఫలించుటకు సహాయపడుతుంది (యోహాను 15:5). పరిశుద్ధాత్మ దేవుడు ఆ వ్యక్తిలో నెమ్మది నెమ్మదిగ దేవుని కుమారుని రూపమును అనగా ఆయన లక్షణములను కలుగు చేస్తాడు. దీనినే రోమా 12:2, రూపాంతర క్రియగా వర్ణిస్తుంది. ఇది కొనసాగే క్రియకాని ఒకే ఒక్కసారి జరుగు క్రియ కాదు. మనస్సులో జరుగు ఈ మార్పు అభిప్రాయాలలో, దృక్పధాలలో, వైఖరులలో, ఆలోచనా విధానములో, ఆశలలో, అభిలాషలలో, భావోద్రేకాలలో దేవుని వాక్యానుకూలమైన మార్పులను కలుగచేస్తుంది. జీవితాంతం జరిగే ఈ ప్రక్రియను "పరిశుద్ధ పరచబడుట" అని కూడా పిలువబడుతుంది.

మత్తయి సువార్త 5,6,7 అధ్యాయాలలో విశ్వాసి తన మనస్సును దేవుని రాజ్యపాలన క్రింద లోబరచినపుడు ఏ విధంగా ప్రవర్తిస్తాడో, ఆ విధంగ లోబరచబడనపుడు ఏ విధంగా వుంటాడో వివరించబడింది. మత్తయి 6:33లో "ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడు అవన్ని మీకు అనుగ్రహించబడును" అని ప్రభువు పలికిన మాటలకు అర్థం కూడా ఇదే! దేవుని రాజ్యపాలనకు అంగీకరించడానికి, అంగీకరించకుండా వుండడానికి కూడా మనస్సుకు అవకాశం ఉంది. ఈ విషయంలో పరిశుద్ధాత్మ దేవుడు బోధిస్తాడు, హెచ్చరిస్తాడు కాని బలవంతం చెయ్యడు, విశ్వాసి ఎంపికలు అతని విలువల మీద ఆధారపడి వుంటాయి. దేవుని విలువలను గూర్చిన సమాచారం దేవుడే దైవవాక్యంలో అందించాడు. ఆయన మాటలయందు విశ్వాసముంచుటకు ఆయన ఎవరో సరిగా అర్థం చేసుకోవాలి.

ధనము విశ్వాసికి నిజమైన భద్రత, ఆనందము, సమాధానము ఇవ్వలేదని, అది దేవుని రాజ్యపానలోనే అనుభవించగలమన్న సత్యం మనస్సునకు అర్థం కావాలి. ఆయన రాజ్యపాలనకు మనస్సు విశ్వాసంతో అంగీకరించినప్పుడు భవిష్యత్తును గూర్చిన విచారము, దైనందిన జీవిత అవసరములను గూర్చిన చింత వుండదు. రాజైన ప్రభువు మన అవసరములను ఎరిగియున్నాడు గనుక ఆయనే తగిన సమయమందు వాటిని మనకు సమకూర్చగలడను భరోస వుంటుంది (మత్తయి 6:32). ఆయన ప్రభుత్వం క్రింద విశ్వాసి మనస్సునకు జీవిత ప్రాధాన్యతలు, విలువల గురించిన సరైన అవగాహన ఉండుట వలన జీవితము కలవరము లేకుండ, చింత లేకుండ గడుపుటకు వీలౌతుంది. అన్యజనులు (అవిశ్వాసులు)

మరియు శరీరానుసారులైన విశ్వాసులు తమ జీవన వ్యాపారములలోని ప్రాధాన్యతలలో తికమకపడి జీవితమును చింతల కుంపటిగా మార్చుకుంటారు (మత్తయి 6:31).

**శరీరానుసారులైన విశ్వాసులు :**


మనస్సును దేవుని రాజ్యపాలనకు అప్పగించుటకు నిరాకరించు విశ్వాసులను శరీరానుసారులని, బలహీనులు, ఆత్మీయంగ శిశువులు ముండ్లతుప్పలలో బ్రతుకువారని, వివిధ పేర్లతో దేవుని వాక్యం వీరిని గురించి చెప్తుంది (1 కొరింథీ 3:1, 2,3, హెబ్రీ 5:12,13, లూకా 8:14) వారి జీవితములలో ఆత్మ దేవుడు క్రీస్తు ప్రభువు వారి రూపమును ఏర్పరచలేకపోవుటకు వారి మనస్సు తీసుకొనిన నిర్ణయాలే కారణము. వారిలో ఆత్మీయ ఎదుగుదల వుండదు. లోతైన ఆత్మీయ సత్యాలు అర్థం చేసుకొనలేరు. వీరిలో ప్రాణము పరిపాలిస్తుంది. వీరు కేవలం దేవుని కృప, క్రీస్తు ప్రభువు వారిలో వారి స్థానంతోనే తృప్తి కలిగి వుంటారు. ఆత్మీయ దాహం, ఆకలి వుండదు. ఆత్మీయ తృప్తి కలిగి జీవిస్తారు. దేవుని వెంబడించుటలో చేయవలసిన త్యాగం, చెల్లించవలసిన క్రయం చెల్లించలేరు. శరీర స్వభావము నుండి క్రీస్తు ప్రభువు వారు అనుగ్రహించిన విడుదల గూర్చిన వివరములు తెలియవు. దైవ గ్రంథం గురించిన సమాచారం వుంటుంది గాని అభ్యాసం వుండదు. సిద్ధాంతాలు తెలుసు, బోధిస్తారు కూడా కాని ఆత్మ సంబంధులు కాదు. వీరి వలన "శరీర కార్యాలు – కలహం, అసూయ, విభజనలు, గ్రూపిజం, కులరాజకీయాలు, చోటు చేసుకుంటాయి (గలతీ 5:18-21). ఓడిపోయిన ఆత్మీయ జీవితాలు కలిగి పరిచర్యలో పసలేని ప్రభావం చూపిస్తారు. వీరి వలన పరిచర్యకు ఎంతో హాని కలుగుతుంది. వీరి వ్యవహారశైలి కేవలము శరీర సంబంధంగా వుంటుంది. ఇలాంటి వారు సీనియారిటి వలన నాయకత్వం లోనికి వచ్చుట వ్యవస్థ అభివృద్ధికి గొడ్డలి పెట్టు.

ప్రియమైన సహోదరి, సహోదరుడా! నీ జీవితంలో నీవు ఏ తరగతికి చెందిన విశ్వాసివి ? ఆత్మ సంబంధివా లేక శరీర సంబంధివా? నీ మనస్సును దేవుని రాజ్య పరిపాలన క్రిందకు తీసుకొని రాగలిగావా ! లేక నీ అహమునే సింహాసనాసీనుని చేసావా? నీవు మారు మనస్సు పొందినప్పుడు దేవునితో చేసిన ఒప్పందం గుర్తుందా? ఆయనను ప్రభువుగాను, రక్షకునిగాను ఆహ్వానించి ఇప్పుడు కేవలం రక్షకునిగా మాత్రమే కొనసాగిస్తావా ? ఇది రాజద్రోహం కాదా ? నమ్మక ద్రోహం కాదా ? వాగ్దానం భగ్నం చేయడం కాదా ? నీ కోసం ఆయన చేసిన త్యాగం, చూపిన ప్రేమ నిన్ను ప్రభావితం చెయ్యలేకపోయాయా ? ఆలోచించు నీ మనస్సు మీద ఆయనే ప్రభువు, నీ ఆత్మకు ఆయనే రక్షకుడు, ప్రభువా ప్రభువా అని పిలుచుట ఎందుకు ? నీవు ఇద్దరు యజమానులకు దాసుడవుగా ఉండలేవు. ఈ రోజైనా సజీవయాగంగా నీ శరీరమును ఆయనకు బలిగా అర్పించుటకు నీ మనస్సులో తీర్మానం చేసుకో. ఆయన నీ మనస్సులో రూపాంతర క్రియ తిరిగి ప్రారంభిస్తాడు.

– **సహో. కె. డేవిడ్ రాజ్ కుమార్**, గుంటూరు.

# పుస్తక సమీక్ష

– లైబ్రరీ




శీర్షిక : లేఖనములు పరిశోధించుడి

రచయిత : అలన్ యం. స్టైబ్స్ (ఆంగ్లములో)

పేజీల సంఖ్య : 563

ప్రచురణ కర్తలు : **యూనియన్ ఆఫ్ ఇవాంజెలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్**

ఆంగ్లములోని 'Search the scriptures' గ్రంథానికి తెలుగు అనువాదం 'లేఖనములు పరిశోధించుడి' అనే ఈ అమూల్యమైన పుస్తకం. గతంలో ఉన్న 'లేఖనములు పరిశోధించుడి' మూడు ప్రతుల సంకలనం ఇది. బైబిలు అనుదిన పఠనకు ఇది గొప్ప సహకారి. ఇది మూడు సంవత్సరముల కోర్సు. బైబిల్ గ్రంథమును మూడేండ్లలో చదువుటకు ఉత్తమమైన ప్రణాళికను ఈ గ్రంథం ద్వారా పొందవచ్చు. మనస్సును వాక్యంపై కేంద్రీకరింపజేస్తూ, ఆ వాక్యం జీవితాన్ని ప్రభావితం చేసే దిశగా, పఠన కోసం కొన్ని ప్రశ్నలు పొందుపరచబడ్డాయి. వ్యక్తిగత ధ్యానం ద్వారా ఆత్మీయంగా ఎదగడానికి, జీవితాన్ని కట్టుకోవడానికి ఈ కోర్సు ప్రోత్సహిస్తుంది. ప్రతుల కోసం సంప్రదించవలసిన చిరునామా :

**యుఇయస్ఐ – తెలంగాణా రాష్ట్ర కార్యాలయం,** సికింద్రాబాద్ – 500026, మొబైల్ నెం : **9491595765.**



# ఆత్మీయ యుద్ధం – విశ్వాసి విజయం

– సహో. రక్షణ్ శీలం, కొత్తగూడెం.

క్రైస్తవ జీవితంను బైబిల్ చాలా సార్లు యుద్ధరంగంతో పోల్చి చూపినది (2 తిమోతి 2:3). మంచి సైనకునిగా ఉండాలని కోరుతుంది. క్రైస్తవ జీవితం ఆటస్థలం కాదు. అది ఒక యుద్ధభూమి. ఇష్టం ఉన్నా లేకపోయిన క్రీస్తు సైన్యంలో చేరాక విశ్వాసి దండులో చేర్చుకున్న వాని సంతోషం కొరకు మంచి పోరాటం చేయాల్సిందే (1తిమోతి 6:12, 2:4). విశ్వాసి జీవితమును మూడు స్థాయిలుగా చెప్పవచ్చు. ఆత్మీయ యుద్ధానికి సిద్ధపడుచున్న స్థితి, యుద్ధం చేస్తున్న స్థితి, యుద్ధం నుండి వస్తూ ఉన్న స్థితి. సైనికునిగా నిరంతరం, అవిశ్రాంతంగా విశ్వాసి పోరాటం చేయాల్సిందే! ఏ సైనికుడు కూడా యుద్ధానికి పూర్తిగా సిద్ధపడకుండా యుద్ధ రంగంలోకి ప్రవేశింపలేడు. అంతేకాకుండా యుద్ధాయుధములు ధరించకుండా యుద్ధంలోకి వెళ్ళాలని దేవుడు కోరడంలేదు.

**ఆత్మీయ యుద్ధం అనగా..**

" క్రీస్తు అనుచరులకు, సాతానుకు మధ్య జరిగే అవిరామ, అవిశ్రాంత పోరాటమే " విశ్వాసులను వారి విశ్వాసం నుండి , క్రీస్తు సహవాసం నుండి, దేవుని ప్రణాళిక నుండి దూరం చేయుటకు సాతాను చేయు అన్యాయపు దాడి ఈ పోరాటం. దేవుని రాజ్య విస్తరణను అడ్డగించుట, మనుష్యులను దేవునికి శాశ్వతంగా దూరంచేసి నరకానికి చేరువ చేసి దేవుని కృపాకార్యాన్ని అడ్డగించి, క్రీస్తు విమోచనా కార్యాన్ని అణగద్రొక్కి, క్రీస్తు సిలువ విజయాన్ని నీరుగార్చి, దేవుని సంఘమును తప్పు దారి పట్టించి విశ్వాసి వ్యక్తిత్వాన్ని నిరాశపరచుటకు సాతాను చేయు విఫల ప్రయత్నమే ఈ పోరాటంలో వాని గురి.

క్రైస్తవ్యంలో సాతానుతో యుద్ధంలో ఉండడమే ఆత్మీయ పోరాటం. యు.ఈ.యస్.ఐ. (విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ మరియు కుటుంబాలు) సంబంధాలు చితికి పోయినవి (Broken relationships) గా ఉండాలని, కోపము, నిరాశ, తిరస్కారాలతో నిండిన జీవితాలై ఉండాలని సాతాను అభిలాష. అంతేకాకుండా విశ్వాసులు ఆత్మఫలం (గలతీ 5:19–22) ఫలించకుండా శరీరకార్యాలు చేయాలని సాతాను వాని మాయా ఉచ్చులోకి దించుటకు మన మీద చేయని దాడి ఏది ఉండదని గుర్తుంచుకోవాలి. కావున సాతాను దాడులను ఎదుర్కొనుటకు నిత్యము సిద్ధపడి ఉండవలెను.

**సాతాను యొక్క ప్రధాన దాడులు:**

మొదటిగా దేవుని స్వభావం, విశ్వసనీయత (Character & Credibility) మీద మనకు అవిశ్వాసం, అనుమానం (Doubt) కలిగేవిధంగా అబద్ధాలను ప్రయోగించి మోసం చేస్తాడు. (ఆది 3:1–8). తరువాత దేవుని ప్రజలు నిత్యత్వపు విలువలకంటే భౌతిక విషయాలను ప్రేమించునట్లు చేసి దేవుని మరిచేటట్లు చేస్తాడు. అంతేకాకుండా మనం ఆకర్షణీయమైన బహూమానాలు, విడిచిపెట్టడానికి ఇష్టపడని వాటిని చూపించి శోధిస్తాడు. కావున దేవుని కృపమీద, శక్తిమీద ఆధారపడి సాతానుని ఓడించాలి.

**ఆత్మీయ యుద్ధానికి ధరించవలసిన ఆయుధములు:**

మనం పోరాడేది విజయం కోసం కాదు, కాని విజయంనుండి పోరాడుచున్నాము (we don't fight for victory but from victory ) మన ప్రభువు మన కోసం సిలువలో గెలిచిన పోరాటం మనది. మన స్వాస్థ్యమును సాతాను దోచుకోకుండా కాపాడుకోవాలి.

**మన బాధ్యతలు:**

– మన శత్రువు గురించి వాని శక్తియుక్తులు మరియు వాని పథకాలగురించి తెలుసుకోవాలి.

– యుద్ధానికి ఉపయోగించవలసిన ఆయుధాలు వాడాలి.

– దేవుడు దయచేసిన బలం, కృప మీద ఆధార పడాలి.

**సాతాను తంత్రములు VS విశ్వాసి ఆయుధములు:**

♦ **మొదటిగా** సాతాను మన మీద విజయవంతంగా ప్రయోగించే ఆయుధం అనైక్యత (Disunity).

సహవాసంలో ఐక్యత మీద దెబ్బకొడితే యుద్ధంలో ఏకాగ్రత కొల్పోతామని వానికి తెలుసు. కావున సహవాసంలో కపటాన్ని (Duplicity) ప్రవేశపెడతాడు. ఈ దాడిని ఎదుర్కొనుటకు మనం సత్యమనే దట్టి కట్టుకోవాలి (ఎఫెసీ 6:14) ఇది మన యథార్థతను (Integrity) గుర్తుచేస్తుంది. క్రీస్తు యొక్క యథార్థ సైనికునిగా ఉంటే సహవాస ఐక్యత నూరుశాతం పొందగలము (కీర్తన 51:6, మత్తయి 6:24).

♦ **రెండవదిగా** మన శత్రువు అబద్ధికుడు, నిందమోపేవాడు. కావున గత పాపాలను గుర్తుచేసి మనస్సాక్షి మీద ప్రభావంచూపే నిందలు వేస్తాడు. మనల్ని మనమే నిందించుకొనే విధంగా చేయగలడు, ఇంకా పరిస్థితుల ద్వారా, ఇతరుల ద్వారా కూడా నిందలు పడే విధంగా చేస్తాడు. కాని క్రీస్తు ద్వారా మనకు ఆపాదించబడిన (Imparted & Imputed) నీతి అనే మైమరువు (ఎఫెసీ 6:14) ను ధరించుకొనుట ద్వారా గెలుపు పొందవచ్చును.

♦ **మూడవదిగా** యుద్ధంలో మనం తోట్రుపాటుపడే విధంగా (Balance Out) చేస్తూ సాతాను దాడి చేస్తాడు. కాని మనం యుద్ధంలో నిలిచియుండునట్లు సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అనే జోడు తోడుగుకొనవలెను (ఎఫెసీ 6: 14-15). సువార్తను నమ్ముటలో, ప్రకటించుటలో స్థిరముగా ఉండవలెను.

- దేవుడు ఆయన వాక్యం, ప్రార్థన ద్వారా (Stability) స్థిరత్వం ఇస్తాడు.
- సిద్ధాంతాలు (Sound Doctrines) సరియైన బోధన ద్వారా తోట్రుపాటు పడకుండా చేస్తాడు.
- ప్రేషిత పిలుపు ద్వారా అనేక ప్రదేశాలకు సువార్త తీసుకువెళ్ళే విధంగా చేస్తాడు.
- అవకాశాల ద్వారా పరిచర్య (Ministry) చేసేవారిగా దీవిస్తాడు.

♦ **నాలుగవదిగా** విశ్వాసులను ఓడించుటకు సాతాను ఎక్కువగా ఉపయోగించేది అవిశ్వాసం అనే ఆయుధం. దీని మీద విజయం పొందుటకు విశ్వాసమనే డాలు ఉపయోగించాలి (ఎఫెసీ 6:16). దేవుని శక్తి మీద విశ్వాసం ఉంటే సాతాను దాడులను త్రిప్పికొట్టి క్రీస్తు ద్వారా జయం పొందుట కష్టం కాదు.

♦ **అయిదవదిగా** విశ్వాసిగా ఎదుర్కొనే పరీక్షలు, పరిశోధనలు వచ్చినప్పుడు నిరాశ (Discouragement) కు గురి చేస్తాడు. ఈ దాడిని ఎదుర్కొనుటకు రక్షణ అనే శిరస్త్రాణం ధరించుకోవాలి (ఎఫెసీ 6:17, 1థెస్స 5:8) ఈ శిరస్త్రాణము మనలను క్రింది వాటినుండి రక్షించును.

అనైక్యత మనస్సు (Divided mind)
మోసపరచే మనస్సు (Deceived mind)
అనుమానించే మనస్సు (Doubtful mind)
నిరాశపరచే మనస్సు (Discouraged mind)
కావున ఈ విశ్వాస పోరాటంలో విజయం మనదే.

♦ **ఆరవదిగా** సాతాను తిరస్కారము (Denial): మన విశ్వాసమును, క్రీస్తు ప్రభువు యొక్క పునరుత్థానమును, బైబిల్ బోధించే ప్రతిదానిని తిరస్కరిస్తాడు. ఈ దాడిని ఎలా ఎదుర్కొనగలము? దేవుని వాక్యమను ఆత్మఖడ్గం ద్వారానే (ఎఫెసీ 6:17). మూడు సార్లు ప్రభువువారు శోధింపబడినప్పుడు ఈ ఖడ్గం ద్వారా గొప్ప విజయాన్ని పొందారు. క్రీస్తు మనస్సును కలిగినవారిగా తప్పక సాతానుని ఓడించగలము.

**ముగింపు:**

ప్రియ నేస్తం,

సాతాను ప్రభావము మన జీవితంలో నిజమే! కాని దేవుని వాక్య ప్రభావము మన మీద ఎక్కువగా ఉంటే సాతాను నిన్ను చూసి వణకదా?

మనలో ఉన్నవాడు లోకములో ఉన్నవాని కంటే గొప్పవాడు (1యోహాను 4:4) అనే విషయం నీవే గెలుస్తావనే ధైర్యం పుట్టించుట లేదా?

దేవుని సిలువ ప్రేమను ప్రతి క్షణం నీ హృదయంలో మెదిలితే, దేవుని వాగ్దానం రోమా 16:20 ప్రకారం సాతానుని చితక త్రోక్కాలనే పౌరుషం కలగడం లేదా?

ప్రతిదినం మౌనధ్యానం చేయకపోతే, దేవునికి లోబడకపోతే యుద్ధాయుధములను వాడకపోతే, తలాంతులను నిర్లక్ష్యం చేస్తే సాతాను గెలుస్తాడని జాగ్రత్త పడదాం. దేవునికి అవిధేయత, కోపం, గర్వం, తిరుగుబాటు, క్షమించలేని మనస్సు మొదలగు లక్షణాల బారిన పడకుండా, ఆత్మీయ అలసటకు గురికాకుండా జాగ్రత్త పడదాం. దేవుని వాక్యం, ప్రార్థనల పునాది లేకపోతే దేవుని చిత్తానికి బయట జీవించేవారిగా ఉండి సాతాను క్రియలకు బానిసలం అవుతాం జాగ్రత్త! దేవునికి లోబడి అపవాదిని ఎదిరించుదాం, అప్పుడు వాడు పారిపోతాడు (యాకోబు 4:7) గనుక అంతిమ విజయం మనదే! మన విజయానికి కారణమైన దేవునికే ఘనత, మహిమలు యుగాయుగములకు కలుగును గాక!

Pray Prepare Participate

# UESI-TS SECOND TRIENNIAL CONFERENCE

## "UNITY, LOVE &PRAYER" John 17:20-23

## Dates: 11th-14th January 2020

**Venue: Word and Deed School, Hayath Nagar, Hyderabad**

**Speakers:**

**Keynote address** : **Mr. A. S. Isaac, Mahabubnagar**

**Expositions** **: Mr. TejdorTeiwsoh, Shillong**

**Devotions** **: Mr. K. David Rajkumar, Guntur**

**Plenary Sessions:**

Leaving a Legacy : Mr. P. John Victor

Friendship Evangelism (for Students) : Mr. M. Kodandaram

Missions in 21st Century (for Graduates) : Mr. Shibu K Mathews

**Registration Charges**:

Family : 2500/-

Employed Single Graduate :1500/-

Students, Unemployed Single Graduates

&Children above 12 years : 500/-

Children in between 5-12 years of age : 300/-

**Registration Process:**

Registration Linkwill be available in **www.uesits.in**

Registrations Starting Date :15th November 2019

Registrations Closing Date : 5th January 2020

**Note:**50% registration amount should be paid during the online registration and balance 50% is payable at the Conference venue. If anyone wants to pay full amount, they can pay during the online registration itself.

**Please note there are no spot registrations.**

# Testimony





## సమకూర్పు

నేను భక్తిగల విశ్వాసకుటుంబంలో పరిశుద్ధరావు మరియు కెరెన్ దంపతులకు జన్మించిన ఏకైక సంతానం. మా సొంత ఊరు తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. మా తలిదండ్రులు నన్ను చిన్ననాటి నుంచి భక్తిలో పెంచారు. మా తండ్రి గారు ఉద్యోగరీత్య పలు ప్రాంతాలు బదిలీ కావడంవలన నేను కూడా వివిధ ప్రాంతాలలో చదవడం జరిగింది. ఎనిమిదవ తరగతి వరకు చదువు బాగానే సాగింది. తొమ్మిదవ తరగతిలో మా తండ్రిగారు గుంటూరు బదిలీ కావడంతో, గుంటూరులోని భాష్యం స్కూల్‌లో జాయిన్ అయ్యాను. కార్పోరేట్ వాతావరణం అలవాటు లేకపోవడంతో ఆ సంవత్సరం ప్రైవేట్‌గా ఫీజుకట్టి పబ్లిక్ పరీక్ష వ్రాసాను. పదవ తరగతి కొరకు విజ్ఞాన్‌లో జాయిన్ అయ్యాను. మంచి మార్కులు, ప్రవర్తనతో అందరికి నామీద మంచి అభిప్రాయం ఏర్పడింది. సరిగ్గా అప్పుడే నా జీవితంలో అనుకొనని మలుపు తిరిగింది.

యూనిట్ పరీక్షలలో తెలుగు గద్యభాగం పరీక్షరోజు సొంత మాటలలో వ్రాయవచ్చు అన్న పరిజ్ఞానం లేకపోవడంతో పరీక్షలో చిట్టి పెట్టి తప్పించుకోవడం చేతకాక పట్టుబడ్డాను. ఫలితంగా నా మీద మచ్చపడటంతో నేను స్కూల్ మానేసాను. ఆ సంవత్సరం మా తల్లిగారికి ఆరోగ్యం బాగోలేని కారణంగా తెనాలిలోనే మా అమ్మమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళాము. ఆ పరిస్థితిలో నేను ఎవరికి చెప్పకుండా యింటినుండి వెళ్ళిపోయి రాత్రి విజయవాడ బస్‌స్టాండ్‌లో పడుకొని, ఉదయం ప్రక్కనే ఉన్న పార్క్‌లో గడిపాను. అందరి ప్రార్థనల ఫలితంగా మనస్సు మార్చుకొని సాయంత్రానికి గుంటూరులోని మా తండ్రిగారి ఆఫీస్‌కు వస్తే, మా తండ్రిగారు వచ్చి నన్ను ఇంటికి తీసుకొని వెళ్ళారు. అటుతరువాత ఇంటికి దగ్గరలోని స్కూల్‌లో జాయిన్ అయినప్పటికి చివరి వరకు కొనసాగలేదు. పబ్లిక్ పరీక్షల చివరి పరీక్ష (సోషల్ స్టడీస్)కు హాజరు కాలేదు. ఎంత బ్రతిమిలాడిన కూడ హాజరు కాకపోవడంతో పదవతరగతి ఫెయిల్ అయ్యాను. అలా ఆ రెండు సంవత్సరములు ఎంతో నెమ్మది, నిలకడ లేని జీవితాన్ని గడిపాను. నన్ను బట్టి మరల మేము మా సొంత ఊరికి వచ్చాము.

ఆ సంవత్సరం వేసవి సెలవులలో విజయవాడ దగ్గర జరిగే సౌవార్తిక శిబిరంకు అప్పటి తెనాలి విద్యార్థి అయిన సునీల్ జాకబ్ ఆహ్వానించగా హాజరు అయ్యాను. విజయ్ అన్నతో జరిగిన 2/2 లో దేవుడు నాతో 1 యోహాను 1:6 ద్వారా మాట్లాడినప్పుడు నా పాపములను ఒప్పుకొని యేసు ప్రభువును స్వంత రక్షకునిగా స్వీకరించాను. ఇక ఎన్నడు చూచి వ్రాయనని తీర్మానించుకొన్నాను. తరువాత సప్లిమెంటరీ పరీక్షకు కష్టపడి చదవడంతో దేవుడు మంచి మార్కులు ఇచ్చారు. ఆ తరువాత తెనాలిలోనే ఇంటర్‌మీడియెట్ చదివాను. అయితే పరిచర్యకు సమయం కేటాయించలేకపోయాను. తరువాత బి.టెక్ ఒంగోలులో జాయిన్ అయినప్పుడు వివిధ కార్యక్రమాలకు, బైబిల్ స్టడీస్‌కు హాజరు కావడం, సాక్ష్యాని పంచుకోవడం, గ్రాడ్యుయేట్స్ గృహాలకు వెళ్లడం, స్నేహితులను గాస్పల్ ఈవినింగ్స్‌కు ఆహ్వానించడం, విద్యార్థులను రూమ్స్‌లోను, హాస్టల్స్‌లోను దర్శించడం, సహవాసంలోని మాధుర్యాన్ని అనుభవించటానికి మరియు జీవితాన్ని కట్టుకోవడానికి ఒంగోలు ఇయులో దేవుడు ఎంతగానో సహాయం చేసారు. తరువాత యం.టెక్ కొరకు అనంతపురం జె.న్.టి.యు లో చేరడం జరిగింది. పరిచర్యలో చురుకుగా ఉండడానికి దేవుడు కృప చూపారు. మరల మా తండ్రి గారికి మిర్యాలగూడ, నల్గొండ బదిలి కావడంతో మేము ఆ ప్రాంతాలకు వెళ్ళాము. అప్పుడు నల్గొండలోని SRTIST ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేసాను. మా ఇంటిని దేవుడు తెరచిన గృహంగా మలిచారు. నల్గొండలో ఉన్నప్పుడు అప్పటికే భీమవరంలోని LIC లో ఉద్యోగం చేస్తున్న సహోదరి. గ్రేస్ గీతికతో వివాహం జరిగింది. కొద్ది నెలల తరువాత (2011) నేను భీమవరంలోని SVKR ఇంజనీరింగ్ కళాశాలలో చేరాను. కుటుంబంగా కలసి పరిచర్య చేసాము. తరువాత రేపల్లె (2014), మహబూబ్‌నగర్ (2016) కు వచ్చాము. ఈ ప్రాంతాలలో అవుట్‌రీచ్, పయనీరింగ్ స్థలాలలో ప్రేయర్ వాక్స్ చేయడం, బైబిల్ స్టడీస్ తీసుకోవడం, విద్యార్థులను దర్శించడానికి దేవుడు కృప చూపించారు.

మేము భీమవరంలో ఉన్నప్పుడు కళాశాలలోని పరిస్థితులను బట్టి 2013 లో ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నం చేసాను. నాడు చేసిన రాజీనామా పూర్తికాల సేవకు సమర్పించుకోవడానికి

దోహదపడుతుందని ఉహించలేదు. మేము మహబూబ్‌నగర్ రాకముందు 2016లో మా తల్లిగారు నా ఉద్యోగ విషయమై ఆలోచిస్తూ మానసికంగా ఆనారోగ్యానికి గురి అయినారు. మా తండ్రి గారి ఊరిలోని దైవసేవకులు స్వస్థత కొరకు ప్రార్ధన చేసినప్పుడు దేవుడు నన్ను తన సేవకు పిలుస్తునట్లు చూపించారని చెప్పారు. మా తల్లిగారు నా చిన్నతనంలో నన్ను దేవుని సేవకు పంపిస్తానని అనుకొన్నట్లు మా తండ్రి ఆ సందర్భములో నాతో చెప్పారు. తరువాత మా తల్లిగారికి దేవుడు ఆరోగ్యమును అనుగ్రహించారు.

ఈ విధంగా ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే మహబూబ్‌నగర్ వచ్చిన క్రొత్తలో JPNC ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకునిగా చేరినప్పటికి దేవుని చిత్తము కాకపోవుట వలన రాజీనామా చేసాను. అప్పుడు దేవా! నేను సేవ చేయడం మీ చిత్తమైతే ఏవిధంగా సేవ చేయాలో చూపించమని అడిగాను. 2017లో టియస్-సియమ్‌టిసి కు హాజరు అయినప్పుడు దేవుడు క్వయిట్ డే నాడు కీర్తన 103:7 ద్వారా దేవుడు మోషేకు తన మార్గములను తెలియజేసినట్లుగా తన యొక్క మార్గములను తెలియజేస్తానని మాట్లాడారు. అప్పటినుండి ఉద్యోగ ప్రయత్నములు విరమించుకున్నాను. పెద్దల సూచన మేరకు, మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ సహో. ఇ.జె. మోజెస్ గారి ప్రార్ధన సహకారం, వ్యక్తిగత మరియు కుటుంబముగా చేసిన ప్రార్ధనల ఫలితంగా యుఇయస్‌ఐ-తెలంగాణలో చేరాలని దేవుని నడిపింపును బట్టి నిర్ణయించుకున్నాను. 2019వ సంవత్సర వాగ్దానం కీర్తన 116:7 ద్వారా నా జీవితానికి క్షేమ స్థితిని దయచేస్తానని వాగ్దానం ఇచ్చారు. ఈ సంవత్సరం మేము మహబూబ్‌నగర్ నుండి హైదరబాద్‌కు రావడంలో దేవుని యొక్క నడిపింపును చూసాము. 2013 నుండి 2019 వరకు ఈ 6 సంవత్సరాల కాలంలో దేవుడు అనేక విషయాలను నేర్పించారు. ప్రస్తుతం మేము నల్లకుంటలో నివాసముంటూ విద్యానగర్ జోన్ పరిచర్యలో పాలుపంచు కోవడానికి దేవుడు కృప చూపించుచున్నారు. అదేవిధంగా దేవుడు ఇరువురికి ఇచ్చిన భాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తు ఆయనకు మహిమకరంగా జీవించునట్లు ప్రార్థించండి.

– సహో. కె. జాన్ భూషణం
ఆఫీస్ స్టాఫ్, యుఇయస్‌ఐ-తెలంగాణ

# నా ఆత్మీయ పోరాటం



"మీరు అపవాది తంత్రములను ఎదిరించుటకు దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకోండి. ఎందుకంటే మనము పోరాడేది శరీరులతో కాదు, ప్రధానులతోనూ, అధికారులతోనూ, ప్రస్తుత అంధకార సంబంధులగు లోకనాధులతోనూ, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహముతోను పోరాడవలసి వుంటుంది. శక్తి మంతులగునట్లు రారాజు మీకిచ్చిన సర్వాంగ కవచమును ధరించుకొనండి... మీ నడుముకు సత్యమను దట్టి.... నీతి అను మైమరవు తొడుగుకొనండి... పాదములకు సమాధాన సువార్త వలనైన సిద్ధ మనస్సు అనే జోడు తోడుగుకొని, విశ్వాసమనే డాలు... రక్షణ శిరస్త్రాణము, వాక్యమనే ఖడ్గము ధరించుకోవడం మరచిపోకండి... ఇవన్నీ మీరు కల్గి ఉ ంటేనే... మన శత్రువు వేసే బాణములను ఆర్పగలరు.

అంటూ మన పితరులు యుఇయస్‌ఐలో ఈ పోరాటాన్ని గూర్చిన దర్శనాన్ని పొంది, భావి భారతదేశాన్ని ప్రభువు కొరకు గెలవడానికి సాధ్యపరిచే అతి ప్రాముఖ్యమైన సైనిక శిక్షణా శిబిరములో అనుభవజ్ఞులైన పెద్దలు ఈ గురుతర బాధ్యతను తమ తరువాత తరము వారికి అందించి వారిని దేవుని కొరకు పోరాట స్ఫూర్తిని నింపడము కొరకు బోధించిన మాటలవి...

కాలేజీ... విశ్వ విద్యాలయ విద్యార్థులను ప్రభువు మార్గములోనికి నడిపించి... ప్రభువు సైనికులుగా నిలబెట్టి, తర్ఫీదునిచ్చి... ఆత్మీయ పోరాట యోధులుగా... కాకలు తీరిన వీరులుగా తీర్చిదిద్దడానికి ఏర్పరచిన ఈ శిబిరంలో నేనూ... సైతం... ఒక సైనికున్ని.... ఆత్మీయ పోరాట యోధున్ని..

శిబిరము నుండి బయటకి వచ్చా.. చాలా ఉ త్సాహంగా ఉంది... కన్నులెత్తి చూశా.... నా కనుచూపు

మేరా... యుద్ధభూమి కనపడుతూ ఉంది. యుద్ధములో అలసిపోయి ఆదమరచి నిద్రిస్తున్న సైనికులు ఆ సమయంలో... పక్కా ప్రణాళికతో శత్రువులోనికి చొచ్చుకొని వచ్చి గురుగులు చల్లి వెళ్ళాడు.

నకిలీ సైనికులు... నకిలీ ఆయుధాలు... నకిలీ పోరాటం... దేవుని ప్రణాళికను దెబ్బతీశాయి. అక్కడక్కడ సైనిక విలువలు పడిపోయి క్రమశిక్షణకు బదులు శత్రువుతో రాజీ పడిన పరిస్థితులు కనిపించాయి. తన సమయము చాలా తక్కువ ఉందని గ్రహించిన శత్రువు గ్రూపిజం, అంతర్గత విభేధాలు, విద్వేషాలకు తెరతీశాడు. పితరుల దర్శనము నుండి సైనికులను మరల్చడానికి కుయుక్తుల వల పన్నుతున్నాడు.

ఈ పరిస్థితుల్లో ప్రభువు యోధుడిగా అంత:దర్శనం నాకు చాలా అవసరమైన ప్రక్రియ. ఏది నకిలీ, ఏది వాస్తవం కనిపెట్టాల్సిన బాధ్యత, అవసరం నాపై ఉంది. ఇక జాప్యానికి అర్థం లేదు. నత్తనడకకు చరమ గీతం పాడాలి. మహా ఘనుడు, భయంకరుడు, సైన్యములకు అధిపతియైన యెహోవాను గుర్తు చేసుకున్నాను. యుద్ధ బేరి మ్రోగించాల్సిన సమయం ఆసన్నమైంది అన్పించి, నా సహచరులను కూడా ప్రేరేపిస్తూ, ప్రోత్సహిస్తూ, ముందుకు సాగబోతే.... నా సిద్ధమనసు జోళ్ళు... సహకరించలేదు. నిరుత్సాహం ఆవరించింది. విశ్వాసము అనే డాలు భారంగా అన్పించింది. నడుముకున్న సత్యమనే దట్టి జారిపోసాగింది... అయ్యో... యుద్ధోపకరణాలు మోయడానికి పనికిరాని నేను యుద్ధము ఎలా చేయగలను ? అనే నిరాశ.... నిర్లిప్తత... దుష్టుడైన శత్రువు 'నిరాశ' బాణాన్ని నాపై ప్రయోగించాడు అని గమనించలేక వెనుదిరిగాను.

నేనేమి చేయలేను నేను దేనికి పనికిరాను అనే భావన మనసును తొలుస్తుండగా... నిశ్శబ్దంగా తల వంచుకొని వెనుదిరిగిన నాకు... హఠాత్తుగా గుర్తొచ్చింది. శత్రువు నిర్మించిన దుర్గాలను... పడగొట్టి వాడిని స్థాన భ్రష్టున్ని చేసి వాని శక్తియుక్తులను నిర్వీర్యం చేయగల శక్తివంతమైన ప్రార్థన అనే ఆయుధం ఒరలో ఉందని...

శక్తినంతటినీ కూడగట్టుకొని మోకాళ్ళ పైన తల ఎత్తి ఆకాశం వైపు చూస్తూ నా రెండు చేతులెత్తి మహాఘనుడు భయంకరుడు.. సైన్యములకధిపతి అగు మహోన్నతుడిని అర్థించా.. ఆర్తనాదాలు చేశా... వెయ్యి ఏనుగుల బలం... మనోధైర్యం పొందిన అనుభూతి దిగ్గున లేచి చూసిన నాకు దూరంగా తన చేతులెత్తి యుద్ధానికి పంపిన మోషే లాంటి అనుభవజ్ఞులైన పెద్దలు, రాజగురువులు... తల పండిన వీరాధివీరులు.. యోధులు... తమ సహకారాన్ని తెలియజేస్తూ.... చేతులెత్తి జై కొట్టారు. వారి సహకారాన్ని అందుకుంటూ... తల వంచి వారికి నా అభివాదాన్ని తెలియజేస్తూ రెట్టించిన ఉత్సాహంతో, శక్తితో... బాధ్యతతో ఒర నుండి చాలా వేగంగా ఖడ్గాన్ని తీసి తిరిగి చూస్తే ఏముంది.. శత్రువు వెనుదిరిగి చూడకుండా... చస్తూ.... బ్రతుకుతూ... పడుతూ... లేస్తూ... పారిపోతున్న దృశ్యం... వాడి అవస్థను చూసి చిన్నగా నవ్వుకుని ఇంక ఏమాత్రం ఆలస్యం చేసినా... పారిపోతున్న వాడు.. మళ్ళీ చొరబడటానికి అవకాశముందని గ్రహించి... అశ్వాన్ని అధిరోహించి... రణరంగం వైపు పరుగు దీయించా... నేను... సైతం... నేను సైతం.... పరిశుద్ధపోరాటంలో ఒక యోధుడినై...

విల్లు విఱచు నాయనే బల్లెం తెగ నరకు నాయనే
చెల్ల చెదర జేసి రిపుల నెల్లద్రుంచు నాయనే
అభయమభయ మభయ మెప్పుడానంద మానంద
మానంద మౌగ
దేవుడే నా కాశ్రయంబు దివ్యమైన దుర్గం
మహా వినోదుడాపదల సహాయుడై నను బ్రోచును...

అని ఉల్లాసంగా ఉత్సాహంగా పాడుకుంటూ నా గుర్రాన్ని ఇంకా దౌడు తీయించా.....

– సహో. శ్యామలాకృపారావు, ఎ.జి. జోన్







# విద్యార్థులు కళాశాల ప్రాంగణాలలో, గ్రాడ్యుయేట్లు ఉద్యోగ ప్రదేశంలో సాక్ష్యాన్ని లేపడం

**మత్తయి 5:12-16, అపో.కా 1:8**

**పరిచయం:**

యు.ఇ.యస్.ఐ ప్రార్థన ద్వారా, అవసరమునకు అనుగుణంగా, ఆధారంగా స్థిరమైన పునాదిపై నిర్మితమైన దేవుని ఉద్యమం. దేవుని కృపలో ఈ ఉద్యమం 65 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. దేవుడు ఖచ్చితంగా ఈ ప్రత్యేక ఉద్యమాన్ని ఒక నిర్దిష్ట దర్శనం, ఉద్దేశంతో ఆరంభించాడు. యు.ఇ.యస్.ఐ. స్పష్టమైన లక్ష్యాలు, సిద్ధాంతాలు, ప్రత్యేకతలు, మౌళిక విలువలు కలిగి క్రీస్తునందు స్వేచ్ఛను, క్రీస్తులో పరిపూర్ణతను పొందిన విద్యార్థులు ఫలించాలని నిర్మాణాత్మక విధానంలో పని చేస్తుంది.

**దర్శనం:** భారతదేశంలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఒక ఇవాంజెలికల్ ఉద్యమంగా పని చేయాడానికి, వ్యవస్థాపకులలోని ఒకరైన ప్రొ. ఇనాక్ గారికి దేవుడు ఈ దర్శనమిచ్చాడు. ఈయన దేవుని వాక్యం, అనుభవపూర్వక జ్ఞానంలోను, దాని ప్రాముఖ్య సత్యంలోను లోతుగా వేరు పారిన దైవభక్తుడు. ఆత్మ దేవునికి సున్నితంగా స్పందించే స్వభావం కల వ్యక్తిగా, విద్యార్థులలోని తీవ్రమైన అశాంతి, వెలితి, అంధకారాన్ని గుర్తించాడు. విద్యార్థులు ఆధ్యాత్మికంగా దేవుని ద్వారా విడుదలపొంది ఫలవంతమైన, పరిపూర్ణమైన దేవుని బిడ్డలుగా తయారవ్వాలని ఆయన ఆశపడ్డాడు. ప్రతి విద్యార్థి వారి కళాశాల ప్రాంగణాలలో, ఆధ్యాత్మిక సత్యాలకు స్థిరమైన పునాది పై తమ జీవితాలను నిర్మాణం చేసుకోవడం ద్వారా సాక్ష్యాన్ని లేపాలని, అది వాళ్ళ అనుదిన జీవితాలలో ప్రతిబింబించాలని కోరుకున్నాడు.

కాబట్టి ఆ తరంలో విద్యార్థుల మధ్య యు.ఇ.యస్.ఐ ఆత్మతో కూడిన ఉద్యమంగా ఆవిర్భవించింది. అది ఆవగింజలా చిన్న ఆరంభాలతో మొదలయిన ఉద్యమం. ఇది చిన్న గుంపులకు ఉద్యమంగా ఉండి, దీనిలో తిరిగి జన్మించిన, ప్రతి విద్యార్థి ఒక సువార్తికునిగా, ప్రతి గ్రాడ్యుయేట్ ఒక పయనీర్, సువార్తికుడు, సలహాదారుడు, కాపరి, బైబిల్ బోధకుడుగా జీవించడానికి పిలువబడ్డాడు.

ప్రస్తుతం యు.ఇ.యస్.ఐ ఒక పెద్ద ఉద్యమంగా ఎదిగింది. భారతదేశంలో నలుమూలలా విస్తరించింది. ప్రతి కళాశాల ప్రాంగణంలో ఆయన రాజ్యం స్థాపించుటానికి ప్రతీ కళాశాలను, విశ్వవిద్యాలయాన్ని చేరుకోవడానికి విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ గురుతర బాధ్యతను చేపట్టారు.

యు.ఇ.యస్.ఐ లో ప్రతి వ్యక్తి, ఉద్యమంగా ఆధ్యాత్మిక పునాదిపై కట్టబడాలని ఉద్ఘాటిస్తుంది. ఇది ఉద్యమానికి జీవనరేఖగా ఉండి, విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు తమ జీవితం, వారి కార్యకలాపాలలో మనం ప్రేమించే దేవుడు, జీవించే, విమోచించే, సమన్వయం చూపే దేవుడని ఇతరులకు చూపగలగాలి. " మీరు లోకమునకు ఉప్పు, వెలుగైయున్నారని " బైబిల్ చెబుతుంది (మత్తయి 5:13,14).

**వాక్యాధారం:** 1 పేతురు 2:9 "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధజనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు".

" ప్రచురము చేయు నిమిత్తము" (గ్రీకు – hopos exaggeilete) భావం

– ప్రకటించడం – చెప్పడం – ఆరంభించడం

గుణాతిశయములు (గ్రీకు – aretas) గుణలక్షణాలు, శ్రేష్టమైన, ఉన్నతమైన అద్భుతమైన దేవుని లక్షణాలు. దేవుని కోసం సాక్ష్యమివ్వడం, దేవుని మహిమాన్విత సందేశాన్ని పంచుకోవడం, ప్రతి విశ్వాసి బాధ్యత. కళాశాల ప్రాంగణంలో, ఉద్యోగ ప్రదేశంలో సాక్ష్యాన్ని ఎలా లేపాలి?

" నేను ఒక క్రైస్తవుణ్ణి చూడగలిగితే, నేను క్రైస్తవుణ్ణి అవుతాను" అని ఒక హిందూ విదార్థి డా. బిల్లి గ్రాహం గారితో అన్నాడు. డా. బిల్లి గ్రాహం గారు తరువాత ఇలా చెప్పారు " అతను అలా చెప్పినప్పుడు నా వైపు చూసాడు. నేను విన్న సందేశాలలో ఇది ఎంతో అద్భుతమైన సందేశం".

**1.కళాశాల ప్రాంగణంలోని విద్యార్థి పద్ధతి:**

- క్రైస్తవ చారిత్రక విశ్వాస సత్యాలకు కళాశాలల్లో సాక్ష్యాని లేపుతూ, అందలి సందేశం మానవ జీవితానికి, అతడు

Continue 20, 21, 27 pages...




# నవంబర్ 2019
# ప్రార్థనాంశాలు

**ఈస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్ సహెూ. వేణు
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: ఖమ్మం – సహెూ. దయాకర్
వరంగల్ – సహెూ. యం. అనీల్
స్టాఫ్: సహెూ. రాజేష్ దాసరి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ సహెూ. ఎల్. శ్రీధర్
గ్రాడ్యుయేట్ హెల్పర్:సహెూ. కె. కిరణ్ కుమార్,

**స్టేషన్ ఘనపూర్ :**

నూతన కాంటాక్ట్స్ కొరకు, వన్ డే గాస్పల్ రిట్రీట్ నిమిత్తం ప్రార్థించండి.

**జనగాం :**

జరిగిన వన్ డే గాస్పల్ రిట్రీట్ బట్టి స్తుతించండి. బాయ్స్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, మరియొక గాస్పల్ రిట్రీట్ కండక్ట్ చేయుటకు, స్టూడెంట్స్ స్టడీస్ మరియు హెల్త్ నిమిత్తం ప్రార్థించండి.

**రాంపూర్ :**

నూతన కాంటాక్ట్స్ కొరకు, వన్ డే గాస్పల్ రిట్రీట్, స్టూడెంట్స్ స్టడీస్ మరియు హెల్త్ నిమిత్తం ప్రార్థించండి.

**తొర్రూర్ :**

వన్ డే గాస్పల్ రిట్రీట్ నిమిత్తం ప్రార్థించండి.

**ములుగు :**

నూతన స్టూడెంట్ కాంటాక్ట్స్ కొరకు, గర్ల్స్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, పోటీ పరీక్షలకు సిద్ధపడుచున్న బ్రదర్ శంకర్ కొరకు మరియు అతని కుటుంబం నిమిత్తం ప్రార్థించండి.

**పరకాల్ :**

స్టూడెంట్ కాంటాక్ట్స్ కొరకు, గర్ల్స్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**వరంగల్ :**

ఇ–క్యాంప్ ఫాలో అప్స్, గ్రాడ్యుయేట్స్ స్టూడెంట్స్ మరియు స్టాఫ్ ఇనీషియేటివ్ వర్క్ బట్టి స్తుతించండి.

అర్థవంతమైన ఇబియస్, బిబియస్, నూతనంగా స్టార్ట్ అయిన ఎంపిసి సెల్స్ ఎఫెక్టివ్‌గా ఉండునట్లు, డిటి క్యాంప్, గర్ల్స్ వన్ డే రిట్రీట్, ఈస్ట్ తెలంగాణ ఫ్యామిలీ కాన్ఫరెన్స్, స్టూడెంట్స్ స్టడీస్ మరియు స్పిరిచ్యువల్ గ్రోత్, అన్ని గ్రాడ్యుయేట్ కుటుంబాల నిమిత్తం ప్రార్థించండి.

**నర్సంపేట:**

నర్సంపేటలో ఇబియస్ స్టార్ట్ అగునట్లు, వన్ డే గాస్పల్ రిట్రీట్ నిమిత్తం ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహెూ. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నిజామాబాద్ – సహెూ. జి. మహారాజ్
మెదక్ – సహెూ. పి. నరేంద్ర
స్టాఫ్: కామారెడ్డి – సహెూ. కె. రవికుమార్
సంగారెడ్డి – సహెూ. సి. హెచ్. ప్రభాకర్
గ్రాడ్యుయేట్ హెల్పర్ సహెూ. డి. సుధాకర్

**నిజామాబాద్ జోన్ 1:**

జరుగుచున్న ఇబియస్, బిబియస్, ఎంపిసి సెల్స్, 3 ఫాలోఅప్ మీటింగ్స్ జరుగుటను బట్టి స్తుతించండి.

నవంబర్‌లో పాలిటెక్నిక్ స్టూడెంట్స్ ఎగ్జామ్స్, లోకల్ మినిస్ట్రీ, స్టూడెంట్స్ స్టడీస్ మరియు గ్రాడ్యుయేట్స్ మినిస్ట్రీ మరియు జాబ్ బాలెన్స్ చేసుకొనునట్లు, బ్రదర్ శామ్యూల్ కుటుంబం మరియు స్టడీస్ కొరకు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్ 2:**

బ్రదర్ సి. హెచ్ ఆనంద్‌కు ఇచ్చిన రక్షణ మరియు జరిగిన వివాహం బట్టి స్తుతించండి.

సిస్టర్ మంజుల ఆరోగ్యం మరియు సుఖప్రసవం కొరకు ప్రార్థించండి.

**కామారెడ్డి :**

అక్టోబర్ 11న జరిగిన పూర్వ విద్యార్థుల మీట్, క్రమంగా జరుగుచున్న ఇయు మరియు ఇజిఎఫ్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

అక్టోబర్ 25 –27 లలో జరుగనున్న డిటి క్యాంప్ కొరకు, కామారెడ్డి మినిస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి.

**సెంట్రల్ తెలంగాణా**

రీజనల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్

డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై సత్యవేలు

రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్

స్టాఫ్: హైదరాబాద్ – సహో. కె. గాబ్రియేల్

రంగారెడ్డి – సహో. జి. సందీప్

స్టాఫ్‌కో–ఆర్డినేటర్స్: వికారాబాద్ – సహో. సి హెచ్ నాగరాజు

రంగారెడ్డి – సహోదరి ఎలిజబెత్ సొలోమోన్

హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

గ్రాడ్యుయేట్ హెల్పర్స్: రంగారెడ్డి

సహో. బి. రామకృష్ణ, హైదరాబాద్

సహోదరి. ప్రవల్లిక

**వనస్థలి పురం :**

పరిచర్యలో దేవుని కాపుదల, నడిపింపు బట్టి స్తుతించండి.

నితీష్ తండ్రి గారి ఆరోగ్యం, కెరీర్, ఫ్రెండ్స్ రక్షణ కొరకు, వినయ్ ఫ్రెండ్స్ రక్షణ, స్పందన ఫ్యామిలీ హెల్త్, రామకృష్ణ, దిలీప్ స్టడీస్ మరియు స్టూడెంట్స్ అందరి స్పిరిచ్యువల్ గ్రోత్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరీర్ మరియు వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**చేవెళ్ళ :**

జరిగిన గాస్పల్ ఈవెనింగ్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్టడీస్, స్పిరిచ్యువల్ గ్రోత్ కొరకై ప్రార్థించండి.

**తాండూరు :**

బ్రదర్ వెంకట్ దంపతులకు దేవుడు అనుగ్రహించిన బాబు కొరకు, బెన్నూర్, దేవనూర్‌లలో జరిగిన గాస్పల్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి

ఇజియఫ్ క్రమంగా జరుగునట్లు, ఫ్యామిలీస్ (వెంకట్,రాజు, ఇనోష్) మినిస్ట్రీ మరియు జాబ్ బాలెన్స్ చేసుకోగలుగునట్లు, బ్రదర్ రాజు ఆరోగ్యం కొరకు డిసెంబర్ 7న జరుగు ఆపరేషన్ నిమిత్తం ప్రార్థించండి.

**వికారాబాద్ :**

డిటి క్యాంప్ వికారాబాద్‌లో కలిగి ఉండుట కొరకు దేవుడు చేసిన సహాయాన్ని బట్టి అటెండ్ అయిన 13 మంది స్టూడెంట్స్‌ని బట్టి స్తుతిద్దాం.

వికారాబాద్‌లో గర్ల్స్ మినిస్ట్రీ ప్రారంభించుట కొరకు, అనీల్, నాని, శివనాగరాజు, బ్రదర్స్ అశోక్, రవి భవిష్యత్ కొరకు, వారి జీవితంలో దేవుని నడిపింపు కొరకు మరియు స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ అందరూ క్వయిట్ టైం అర్థవంతంగా చేసికొనులాగున ప్రార్థించండి.

**సైదాబాద్ :**

జరిగిన ఇసి క్యాంప్, వన్ డే గాస్పల్ మీటింగ్, బ్రదర్ జ్ఞానరాజు హెల్త్ రికవరీ, బ్రదర్ చిట్టిబాబు గృహం పరిచర్యకై తెరవబడినందుకు, బ్రదర్ సురేశ్ కాలి గాయం నుండి త్వరగా స్వస్థపడునట్లు, బ్రదర్ అనీల్‌కు ఎపి సచివాలయంలో వచ్చిన జాబ్ బట్టి స్తుతించండి.

ఇసి క్యాంప్ ఫాలోఅప్, మెంబర్స్ అందరు యుఇఎస్ఐ దర్శనం కలిగి పనిచేయునట్లు, సంతోష్ నగర్ ఏరియాలో విశ్వాస విద్యార్థుల కొరకు, బైబిల్ స్టడీస్, ఎంపిసిలు క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**రామంతాపూర్ :**

సిస్టర్ మాధవి డెంగ్యు ఫీవర్ నుండి కోలుకున్నందులకై, రెగ్యులర్ బాయ్స్ బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

ఎస్.సి. హాస్టల్‌లో గర్ల్స్ కాంటాక్ట్స్ కొరకు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్, ఇసికి అటెండ్ అయిన విద్యార్థులు దేవునిలో బలపడునట్లు, అప్ కమింగ్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ త్రివేణి సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**కూకట్‌పల్లి :**

నూతనంగా ప్రారంభమైన జెఎన్‌టియు బాయ్స్ బిబియస్ మరియు జెడిసి గర్ల్స్ ఇబియస్ బట్టి స్తుతించండి.

జెడిసి బాయ్స్ ఇబియస్, శ్రీ చైతన్య కాలేజీలలో బైబిల్ స్టడీస్ క్రమంగా, ఫలభరితంగా జరుగునట్లు, నూతన విశ్వాస విద్యార్థులు దేవునిలో కొనసాగునట్లు, అక్టోబర్‌లో జరుగనున్న ఫెలోషిప్ రిట్రీట్, నవంబర్‌లో జెఎన్‌టియు విద్యార్థుల పరీక్షల నిమిత్తం ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

బ్రదర్ పాల్ కుటుంబం మరియు జాబ్ కొరకు, బ్రదర్ రంగారావు కుటుంబం కొరకు మరియు పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు, బ్రదర్ మాన్యా నాయక్ పిల్లల ఆరోగ్యం, బ్రదర్ కోటేశ్వరరావు జాబ్, ఎస్.సి. గర్ల్స్ హాస్టల్ బైబిల్ స్టడీ, ఇజిఎఫ్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**బోయినపల్లి :**

సిస్టర్ ప్రతిభకు దేవుడిచ్చిన కుమార్తె కొరకు బ్రదర్ వసంత్ మరియు రోజా కుటుంబానికి దేవుడు ఇచ్చిన కుమారుని బట్టి, యుఇఎస్ఐ ప్రేయర్ డే, డిటి క్యాంప్‌కు అటెండ్ అయిన స్టూడెంట్స్ ప్రణీత్, చేతన్, లోకేష్, దుర్గాప్రసాద్, అశోక్, శివ కుమార్‌ల కొరకు మరియు గ్రాడ్యుయేట్ హెల్పర్ బ్రదర్ మధుని బట్టి స్తుతించండి.

బ్రదర్ దివాకర్ రెడ్డి హెల్త్ రికవరీ కొరకు, బ్రదర్ ఎలీషా వివాహం కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్ :**

బ్రదర్ నరేష్ శాలరీ పెరిగిన విధానాన్ని బట్టి, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్ బిట్స్ పిలాని యూనివర్సిటీలో వచ్చిన స్టూడెంట్ కాంటాక్ట్‌ను బట్టి స్తుతించండి.

బ్రదర్ సిద్ధార్థ్ యొక్క మినీ ప్రాజెక్ట్ కొరకు, సెమినార్ డాక్యుమెంటేషన్ కొరకు, మేడ్చల్ బిబిఎస్ కొరకు, బ్రదర్ మధు యొక్క తండ్రిగారి స్వస్థత, బ్రదర్ దినకరన్ జాబ్ కొరకు, సహోదరి పార్వతి కుటుంబం మరియు తల్లిదండ్రుల రక్షణ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్ :**

మియాపూర్‌లో స్టార్ట్ అయిన గర్ల్స్ బైబిల్ స్టడీ, బైబిల్ స్టడీ సెల్స్‌కు నూతనంగా యాడ్ అయిన విద్యార్థుల కొరకు, అక్టోబర్ 8న జరిగిన బిలీవర్స్ రిట్రీట్ బట్టి స్తుతించండి.

ఎంపిసిలు, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా క్రమంగా కొనసాగునట్లు, నూతన స్టూడెంట్స్ ఫాలోఅప్, సిస్టర్ నిస్సీ సుఖప్రసవం కొరకు, అందరి సభ్యుల ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**సైనికపురి :**

డిటిక్యాంప్ అటెండ్ అయిన స్టూడెంట్స్, ఎస్ఎంటిసికి అటెండ్ అయిన ఒక స్టూడెంట్, జరిగిన ప్రేయర్ డే బట్టి స్తుతించండి.

డిటిక్యాంప్ స్టూడెంట్స్ సింధూర, కమల్, నోయల్, శామ్యూల్ కొరకు, ఎఫెక్టివ్ బిబియస్, 1:3 మైక్రో ప్రేయర్ సెల్స్, మీనింగ్ ఫుల్ క్వయిట్ టైం, సభ్యులందరూ మినిస్ట్రీలో ఇన్వాల్వ్ అగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్ మరియు సెటిల్మెంట్, వివాహాల నిమిత్తం ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

జరుగుతున్న బైబిల్ స్టడీస్, స్థానిక సంఘాలతో సఖ్యత, సిస్టర్ సౌమ్య మణికుమార్‌కు దేవుడు అనుగ్రహించిన పాపను బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్పిరిచ్యువల్ గ్రోత్, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, గ్రాడ్యుయేట్స్ అందరు పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు, అప్ కమింగ్ ప్రోగ్రామ్స్, బ్రదర్ స్వామి లలిత దంపతులకు దేవుడు బిడ్డలనుఅనుగ్రహించునట్లు, అందరి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**ఓయు జోన్ :**

వన్ డే రిట్రీట్‌కు అటెండ్ అయిన 17 మంది గర్ల్స్ మరియు 7 బాయ్స్, క్రమంగా జరుగుచున్న 2 బిబియస్ సెల్స్, ఇంజనీరింగ్ కాలేజీలో లభించిన 2 న్యూ కాంటాక్ట్స్, నూతనంగా ఇజియఫ్‌కు యాడ్ అయిన సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్ ప్రసన్నకుమార్, బ్రదర్ రమేశ్, బ్రదర్ శ్రీను, బ్రదర్ హుస్సేన్‌ల కొరకు, బ్రదర్ మహేష్ స్టార్ట్ చేసిన కంపెనీ ఒక సంవత్సరం పూర్తి అయినందులకు, సిస్టర్ ప్రవల్లిక గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా జాయిన్ అగుటను బట్టి స్తుతించండి.

బిబియస్ క్రమంగా మరియు అర్థవంతంగా జరుగునట్లు, జోన్‌లో ఇంకనూ జరగవలసిన ఇవాన్జలిస్టిక్ ఎఫోర్ట్స్ కొరకు, ఇ-రిట్రీట్‌కు అటెండ్ అయిన విద్యార్థుల ఫాలో అప్, ఇజియఫ్ బైబిల్ స్టడీ నిమిత్తం ప్రార్థించండి.

**సికింద్రాబాద్ :**

నూతన ఇజియఫ్ కమిటీ, బ్రదర్ ప్రకాష్‌కు అనుగ్రహించిన రెంటల్ హౌస్, బ్రదర్ క్లెమెంట్‌కు అనుగ్రహించిన ఆరోగ్యం, బ్రదర్ విష్ణు వివాహం, బ్రదర్ శ్రీనివాస్ తన గృహంలో గాస్పల్ ప్రకటించుటను బట్టి స్తుతించండి.

ఎంపిసిలు, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా క్రమంగా జరుగునట్లు, సిస్టర్ అర్చన ఉద్యోగం కొరకు, బ్రదర్ క్లెమెంట్ ఆరోగ్యం, బ్రదర్ ప్రకాష్ కుటుంబం పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు, బ్రదర్ పవన్ జాబ్‌లో స్టెబిలిటీ మరియు వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణా**

రీజనల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న

డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి. హెచ్. రాబర్ట్

మహబూబ్‌నగర్ - సహో. వెంకస్వామి

స్టాఫ్: మహబూబ్‌నగర్ - సహో. ఓబులేసు

నల్గొండ - యన్. శ్రీనివాస్

గ్రాడ్యుయేట్ హెల్పర్:-సహో. జి. దేవేందర్, గద్వాల్

**కోదాడ :**

క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఎంపిసిలు, జరిగిన యుఇఎస్ఐ ఫార్మేషన్ డే, ప్రేయర్ గాదరింగ్స్ బట్టి స్తుతించండి.

స్టూడెంట్స్ స్టడీస్, గ్రాడ్యుయేట్స్ జాబ్ మరియు మినిస్ట్రీ బాలన్స్ చేయునట్లు, డిటి కాంప్‌కు న్యూ స్టూడెంట్స్ అటెండ్ అగునట్లు ప్రార్థించండి.

**నల్గొండ :**

కె.యాదగిరి అన్న దేవరకొండకు ట్రాన్స్‌ఫర్ అయినందులకు, పి.పాపయ్య గారిని దేవుడు పక్షవాతం నుంచి మెరుగు పరుస్తున్న విధానాన్ని బట్టి స్తుతించండి.

బ్రదర్ పి. అనిల్ జాబ్, పి. జీవరత్నం రాజు గారి కుమార్తె డెలివరీ, మినిస్ట్రీలో సభ్యులందరి చొరవ కొరకు ప్రార్థించండి.

**షాద్ నగర్ :**

ప్రేయర్ డే అర్థవంతంగా జరుగుటను బట్టి స్తుతించండి. అక్టోబర్ 20న జరుగు రిట్రీట్ కొరకు, బిబియస్‌లు క్రమంగా జరుగు నిమిత్తం ప్రార్థించండి.

**నాగర్ కర్నూల్:**

సిస్టర్ నళిని కుటుంబం పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీకి బదిలీ అగుటను బట్టి స్తుతించండి.

నవంబర్ లోపు ఇబియస్ సెల్ ప్రారంబించుటకు హాఫ్ – డే గాస్పల్ రిట్రీట్ ప్లాన్ చేయునట్లు, బ్రదర్ జోయల్ పీటర్ మినిస్ట్రీలో చురుకుగా పాల్గొనునట్లు, పాలెం అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఇబియస్ ప్రారంభించుటకు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ నిమిత్తం ప్రార్థించండి.

## విద్యార్థులు కళాశాల ప్రాంగణాలలో, గ్రాడ్యుయేట్లు ఉద్యోగ ప్రదేశంలో సాక్ష్యాన్ని లేపడం

ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం అని గ్రహించేలా చూపడం.

♦ క్రొత్త జన్మ ద్వారా క్రీస్తు యేసుని తమ స్వరక్షకునిగా, ప్రభువుగా, దేవునిగా అంగీకరించునట్లు ఇతర విద్యార్థులను ఆయనతో వ్యక్తిగత అనుభవంలోనికి నడిపించుటకై క్రీస్తు యొక్క సవాళ్ళను వారికి ప్రబోధించడం.

**ఉద్యోగ ప్రదేశంలో గ్రాడ్యుయేట్లు**

క్రైస్తవ చారిత్రక విశ్వాస సత్యాలకు సమాజంలో సాక్ష్యాన్ని లేపుతూ, యు.ఇ.యస్.ఐ. సిద్ధాంతాలను కలిగి, అందలి సందేశం మానవ జీవితానికి, అతడు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం అని చూపుతూ, ఈ లోకానికి ఉప్పుగా, వెలుగుగా పిలువబడిన పిలుపును నెరవేర్చుడి.

క్రొత్త జన్మ ద్వారా క్రీస్తు యేసుని తమ స్వరక్షకునిగా, ప్రభువుగా, దేవునిగా అంగీకరించునట్లు ఇతర స్నేహితులను, సహెూద్యోగులను ఆయనలో వ్యక్తిగత అనుభవంలోనికి నడుపుట.

♦ **వివరణ:** ప్రతి ఇ.యు విద్యార్థి, గ్రాడ్యుయేట్‌కి ఈ లక్ష్యాలు మొట్టమొదటి లక్షణాలుగా ఉండాలి. యేసు క్రీస్తు పరలోకానికి ఆరోహణ కాకముందు తన శిష్యులకిచ్చిన గొప్ప ఆజ్ఞ పై ఈ లక్ష్యాలు ఆధారపడి ఉన్నాయి. (మార్కు 16:15, మత్తయి 28:19, అపో.కా 1:8). కాబట్టి:

♦ మన ఫిలాసఫీ: విద్యార్థుల కొరకు, విద్యార్థుల చేత, విద్యార్థుల యొక్క

♦ మన సూత్రం: ప్రతీ విదార్థి కళాశాల ప్రాంగణం విడిచిపెట్టక మునుపు సువార్త ఒక్కసారైన వినాలి.

కాబట్టి మొదటి లక్ష్యం యొక్క పరిమితి 'కళాశాల విద్యార్థులు'. భారతదేశంలోని కళాశాల ప్రాంగణంలోని డా. జె. హెచ్. జోవెట్ తన పుస్తకం "ఎపేషన్ ఫర్ సోల్స్" లో ఇలా వ్రాసారు.

"విరిగి నలిగిన హృదయాలకు చేసే సువార్తకు, రక్తం కారే హృదయాల పరిచర్య అవసరం. మన సానుభూతిలో వేదన లేకపోతే, మనం ఎన్నటికీ ఆ లోతైన కోరికకు సేవకులం కాలేము. మనం అనుభవించని అవసరాలేలని మనం ఎన్నడూ స్పష్టపరచలేం. కన్నీళ్ళులేని హృదయాలు, ఈ కోరికకు రాయబారులు కాలేవు. విమోచించాలంటే జాలి చూపాలి. సేవించే రక్తానికి సేవకులం కావలంటే మనం రక్తం కార్చాలి.

**2. దర్శనమంటే ఏమిటి?**

దర్శనం మనలను స్వాదీనం చేసుకుంటుంది. దర్శనం అనేది మన హృదయమారా, బలంతో లోతుగా నమ్మే కల. క్రీస్తు శరీరంలో ఇది దేవుని చిత్తం అని నమ్ముతాం, దీనికి త్యాగం చేయడానికి వెనుకాడం, దీని నెరవేర్పుకు కష్టపడి పరిచర్య చేస్తాం.

***యు.ఇ.యస్.ఐ దర్శనం:*** మార్పు చెందిన విద్యార్థులు ప్రభువైన యేసు క్రీస్తు శిష్యులుగా కళాశాల ప్రాంగణాలను, దేశాన్ని ప్రభావితం చేయడం.

***మిషన్:*** భారతీయ కళాశాల విద్యార్థులను సౌవార్తీకరించి, ప్రభువైన యేసు క్రీస్తు శిష్యులుగా తర్ఫీదు చేసి వారు సంఘాన్ని, సమాజాన్ని సేవించే విధంగా తయారు చేయడానికి యు.ఇ.యస్.ఐ కృషి చేస్తుంది.

ఈ వాక్యంలో రెండు అంశాలున్నాయి.

♦ మార్పు చెందిన విద్యార్థులు

♦ కళాశాల ప్రాంగణాలను ప్రభావితం చేయడం

కాబట్టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థి పాత్ర ఏమిటి? ఒక విశ్వాసిగా ఆమె/అతడు కళాశాల ప్రాంగణాలను ఎలా ప్రభావితం చేయాలి? పైన చెప్పిన ప్రశ్నలకు జవాబిచ్చేముందు ఇ.యు. విద్యార్థి కళాశాల ప్రాంగణాన్ని అర్థం చేసుకోవాలి. తమ

కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు/సవాళ్ళు ఏమిటి? వాక్యానుసారంగా వాటికి ఎలా స్పందించాలి?

**3.కళాశాల ప్రాంగణం**

కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పరిజ్ఞానాన్ని అధ్యయనం చేసి, పరిశోధనల ద్వారా అన్వేషించి, దానిని వికసింప చేసే ప్రదేశాలు. ఇక్కడ విభిన్న అంశాలు, అభిప్రాయాలు, అధ్యయనం చేసి, బోధించి, చర్చించి, ఈ క్లిష్టమైన మానవ సమాజంలో పరిజ్ఞానాన్ని వృద్ధిచేసే ప్రయత్నం, వర్తింపచేసే ప్రయత్నం జరుగుతుంది. కాబట్టి ఈ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మానవ ఆలోచనకు ఆరంభ ప్రదేశాలు. క్రొత్త ఆలోచనలు, అంశాలు, పరిశోధన, విచారణ, చర్చ, విమర్శనాత్మక విశ్లేషణకు ఆయువుపట్టులు.

**విద్యకాకుండా విద్యార్థులు కళాశాల ప్రాంగణాలలో ఎదుర్కొనే సమస్యలేమిటి?**

ప్రతి విద్యార్థి కళాశాలలను ప్రభావితం చేయడానికి ప్రాథమికంగా, కళాశాలల్లో నెలకొనే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలి. బావిలో కప్పలా, ఇసుకలో తల దూర్చే ఆష్ట్రిచ్ పక్షిలా ఉండకూడదు. తన చుట్టూ ఉన్న వాతావరణ పరిస్థితి తెలుసుకున్నప్పుడు వాటికి వాక్యానుసారమైన పరిష్కారాన్ని అందించగలడు.

**కళాశాలలో ఉండే పోకడలు (ట్రెండ్స్):**

1.పొగ త్రాగడం 2.మద్యం సేవించడం 3.మాదకద్రవ్యాలు 4.స్త్రీ,పురుష ఆనారోగ్య సంబంధాలు 5.ఈవ్ టీజింగ్ 6.ర్యాగింగ్ 7.అవినీతి 8.కాపీ వ్రాయడం 9.సమ్మెలు 10.క్లాసులు బహిష్కరణ 11.ఒంటరితనం 12.నిస్పృహ 13.ఆనారోగ్య సమస్యలు 14.ఆర్థిక ఇబ్బందులు 15.మీడియా 16.భవిష్యత్తు భయం 17.సహజీవనం 18.కులం, జాతి, భాష, ప్రాంతీయ వివక్షలు.

**విద్యార్థుల కోసం:**

వ్యక్తిగతంగా, గుంపుగా లేక సహవాసంగా ఈ పోకడలు, సమస్యలు మరియు అవసరాలకు ఎలా స్పందిస్తారు?

ఉదా: ర్యాగింగ్, కులం, ప్రాంతీయ సమస్యలు కళాశాలలో ఎదుర్కొన్నప్పుడు ఆ నిర్దిష్ట విషయాల పై మీరు ఎలా స్పందిస్తారు?

" మీరు యెరుషలేములోను యూదయా, సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు" అపొ.కా 1:8.

◆ మొట్టమొదటిగా విద్యార్థులుగా క్రైస్తవ విశ్వాసం, నమ్మకాలు, కాలం చెల్లినవనే అభిప్రాయంతో కాక, అది సత్యమైనది, అనుగుణ్యమైనది, కేవలం అది మాత్రమే మానవ సమస్యలకు పరిష్కారం చూపుతుందని నమ్మాలి, చూపాలి.

◆ ప్రతి ఇ.యు విద్యార్థి దేవుని వాక్యాన్ని లోతుగా అధ్యయనం చేయడం ద్వారా, దేవుని వాక్య సత్యాలు ఎలాంటి పరిష్కారాన్ని ఇవ్వగలవో అర్థం చేసుకుంటారు. దీని ద్వారా విభిన్న నేపథ్యాలనుండి వచ్చిన వారికి చారిత్రక క్రైస్తవ సత్యాలకు సాక్ష్యం లేపగలరు.

◆ ఇ.యు విద్యార్థిగా క్రమం తప్పకుండా తరగతులకు హాజరవ్వడం, విద్యలో ప్రతిభావంతులుగా కొనసాగడం ద్వారా ప్రభావం చూపగలం.

◆ విద్యార్థులు పఠించే సబ్జెక్ట్స్, తాము నమ్మే విశ్వాసానికి సంబంధం చూపగలగాలి (సృష్టి VS పరిణామ సిద్ధాంతం).

◆ కళాశాలలో ఉత్పన్నమయ్యే ప్రశ్నలను గ్రహించాలి, వాటికి జవాబులు వాక్యం ద్వారా తెలుసుకోవాలి. అంతేగాని వాటిని చూసి బెదిరి పోయి విశ్వాసంలో వెనక్కి వెళ్ళి పోకూడదు.

◆ గ్రాడుయేట్స్, స్టాఫ్ నుంచి సలహాలు, తర్ఫీదును పొందాలి. ఆయా అంశాలలోని నిపుణులతో ప్రత్యేక లెక్చర్స్ ఏర్పాటు చేయాలి.

◆ ఇ.యు లోని వివిధ ప్రోగ్రాములకు హాజరయి, తమని తాము చక్కగా తర్ఫీదు చేసుకోవాలి.

కళాశాల ప్రాంగణాలు యుద్ధభూముల్లాంటివి. యుద్ధరంగం ముందు పోరాడే వాళ్ళు విద్యార్థులే.

◆ ఇతర విద్యార్థులతో స్నేహభావంతో వ్యవహరించి, వాళ్ళ జీవిత కథలు వినాలి, సహాయపడాలి.

◆ మీ జీవిత కథలను, సాక్ష్యాని వాళ్ళతో పంచుకోవాలి.

◆ క్రైస్తవ సాహిత్యం, ఆన్‌లైన్ ఆర్టికల్స్, సమాజ సమస్యల రచనలను చదవాలి.

◆ మీ అభిప్రాయములను ఎంతో స్పష్టంగా, సమతుల్యతతో కళాశాల మేగజైన్‌లో వ్యక్తం చేయాలి.

2 పేతురు 1:19.

**4.గ్రాడ్యుయేట్ల కొరకు**

సమస్యలు, వివిధ పోకడలు, సవాళ్ళు ఉద్యోగ ప్రదేశంలోను చూడగలం. మీరు ఎలా స్పందిస్తారు?

కళాశాల ప్రాంగణాలలో/ఉద్యోగ ప్రదేశాలలో గ్రాడ్యుయేట్ల స్పందన.

1.కళాశాల ప్రాంగణాలలో అంకితభావంతో క్రైస్తవ అధ్యాపకులు, ప్రొఫెసర్లుగా పనిచేయాలి. క్రైస్తవ్యాన్ని అనుదిన జీవితంలో ప్రతిబింబించాలి. ఫిలిప్పీ 2:16.

2.వీరికి కళాశాల, విశ్వవిద్యాలయాల వాతావరణం



– జీవితగాథ

# ఆల్బేనియా దేశపు చిన్న పుష్పం

## – మదర్ థెరీసా

**"ఎదుటివారిని చూసి ప్రేమ పూర్వకంగా నవ్వగలిగితే, అదే వారికి నువ్విచ్చే అందమైన బహుమతి"**

మదర్ థెరీసా చిన్న వయస్సులోనే, భారతదేశంలో నన్‌గా సేవలందించుటకు తాను పిలువబడ్డానని గ్రహించారు. 1946వ సంవత్సరములో కలకత్తాలో నివసిస్తూ బోధనా వృత్తిని కొనసాగిస్తున్న ఆమె కలకత్తాలోని అత్యంత దయనీయ స్థితిలో ఉన్న బీదవారి మధ్య నివసించి వారికి ఉచిత సేవలను అందించాలని "తన పిలుపులోనే మరొక పిలుపు"ను ఆమె పొందుకున్నారు. ఆమె భారత దేశానికి వచ్చి తన జీవితాంతం వరకు అట్టడుగు స్థితిలో ఉన్న బీద ప్రజలకు, అనాథలకు, అనారోగ్యంతో ఉన్నవారికి చేసిన సేవ మరుపురానిది.

**స్కోపే నగరంలో బాల్య జీవితం :**

అది సెర్బియాలోని స్కోపే నగరం. అక్కడ ఆల్బేనియాకు చెందిన కుటుంబాలు అనేకం నివసించేవి. బోయాజీన్ కుటుంబం కూడా అందులో ఒకటి. అక్కడి ప్రజలు టర్కిష్ మరియు సెర్బోక్రొయేషియన్ భాషలు మాట్లాడేవారు. ఆల్బేనియన్లు మాత్రం ఇంట్లో ఆల్బేనియన్ భాషనే మాట్లాడేవారు. బోయాజీన్లు ఈస్టర్న్ ఆర్థడాక్స్ క్రిస్టియన్లుగా పిలువబడే కేథలిక్‌లు. స్కోపేలో అనేకులు ముస్లింలు కూడా ఉండేవారు. ఆ నగరంలో మసీదులు, ఎత్తయిన మినారేట్లు ఎక్కువగా ఉండేవి.

నికోలాయ్ బోయాజీన్ మరియు డ్రేనాఫిల్ దంపతులు స్కోపేలో స్థిరపడ్డారు. నికోలాయ్, మోర్టేన్ అనే ఒక ఇటాలియన్ వ్యక్తితో కలిసి వ్యాపారం చేసేవాడు. తినుబండారాలు, వస్తువులు, లెదర్ సామానులు మొదలగు వాటిని కొనుగోలు చేసి అమ్మేవారు. వారికి ముగ్గురు సంతానం. పెద్ద కుమార్తె అగాథా, కుమారుడు లాజర్ మరియు చిన్న కుమార్తె గోన్హా. వారు ఆతిథ్యం ఇవ్వడంలో ముందుండేవాళ్ళు. అతిథులను రంజింపజేయడానికి పాటలు పాడేవాళ్ళు. వాయిద్యాలను వాయించేవాళ్ళు. వారి ఇంటికి వచ్చే అతిథులు కొందరు మురికిగా వుండేవారు. వారి నుండి దుర్వాసన వచ్చేది. కొందరికి ఆహారాన్ని, వస్త్రాలను తరచుగా ఇచ్చేవారు. తన చిన్న కుమార్తె గోన్హాతో తల్లి ఈ విధంగా చెప్పేది. "యేసు ఈ విధంగానే గాయాలతో బాధపడ్డాడు గోన్హా, ఇటువంటి ప్రజలకు నీవు సహాయం చేస్తే యేసయ్యకు సహాయం చేసినట్టే".

గోన్హా అనగా ఆల్బేనియన్ భాషలో "పూ మొగ్గ" అని అర్థం. ఆమె తల్లి తన చిన్న కూతురుని ఎంతో ముద్దుగా గోన్హా అని పిలుచుకునేది. గోన్హా యేసు ఈలోకానికి పసిబిడ్డగా అవతరించిన కారణంగా వచ్చిన ఆనందాన్ని గూర్చి ఆలోచించేది. ఆయన సిలువ వేయబడిన విషయం గూర్చి చింతించేది. ఆరేళ్ళ వయస్సులో అక్కడి చర్చ్ ఆఫ్ సేక్రేడ్ హార్ట్ కు చెందిన బడికి వెళ్ళేది. చిన్నప్పటి నుండే ఆల్బేనియన్, సెర్బో క్రొయేషియన్, టర్కిష్ , ఫ్రెంచ్ మరియు ఇటాలియన్ భాషలు మాట్లాడేది. గోన్హా కవితాత్మకముగా ఉండేది. కథలు రాసేది. అగాథా ఎక్కువ తెలివి గలది. లాజర్ తన తండ్రి వలె ప్రయాణాలు చేయడానికి ఎక్కువగా ఇష్టపడేవాడు.

వారు నివసించే ప్రాంతంలో యుద్ధాలు సర్వసాధారణంగా జరుగుతుండేవి. తమ పాత శత్రువైన టర్కీకి వ్యతిరేకంగా సెర్బులు, అల్బేనియన్లు పోరాడేవారు. గోన్హా తండ్రి యుద్ధసమయంలో మరణించాడు. రాజకీయంగా అతనికి విషం ఇచ్చి చంపారని గోన్హా విన్నది. రాజకీయాలు ఎంత ప్రమాదకరమైనవో గోన్హాకు అర్థం అయ్యింది. తన తండ్రి యొక్క వ్యాపారాన్ని ఆర్థిక అవసరాల నిమిత్తం తల్లి కొనసాగించింది. స్వయంకృషితో వ్యాపారాన్ని ఆమె త్వరగానే అభివృద్ధి చేసింది. ప్రతి వ్యక్తీ కూడా సాధారణంగా ఇతరులు ఊహించే దానికన్నా ఎంతో తెలివైనవారు మరియు విలువైనవారు అనే సత్యాన్ని ఆమె

తల్లిని చూసి తెలుసుకున్నది. "పేదవాళ్ళు కూడా విలువైన వారే, దేవుని దృష్టిలో వస్తు సంపదకు అసలు విలువ లేదు" అని నమ్మింది గోన్హా. తాను పెద్దయిన తరువాత ఒక ఉపాధ్యాయురాలిగా కావాలని తలంచేది.

గోన్హా చదువులో, చర్చి కార్య కలాపాల్లో ముందుండేది. స్కూల్‌లో తానే టాప్ స్టూడెంట్. ఆమె ముఖం ఎత్తయిన నుదురు, మెరుస్తున్న కళ్ళతో ఎంతో తేజస్సుతో ఉండేది. ఆమె ఇంటి పని చేసేది. ఖాళీ సమయాలలో అమ్మతో కలిసి పేదలను దర్శించేది. చర్చి ఫంక్షన్లలో అక్కతో కలిసి పాటలు పాడేది. స్నేహితులతో ఆటలాడేది. పుస్తకాలు మరియు పద్యాలు వ్రాసేది.

ఒకనాడు వారి చర్చి ఫాదర్ ఇగ్నేషియస్ లయోలా మాటలను గోన్హాకు గుర్తు చేశారు. **"నేను క్రీస్తు నిమిత్తం ఏమి చేసాను? క్రీస్తు కొరకు నేను ఏమి చేస్తున్నాను? క్రీస్తు కొరకై నేను ఏమి చేయబోవుచున్నాను?".** గోన్హాను అవి ఎంతో ఉత్తేజపరిచాయి. చర్చికి సంబంధించిన బృందంతో కలిసి నూతన కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనసాగింది.

**"సహాయం చెయ్యడానికి ఉండాల్సింది డబ్బు కాదు, మంచి మనస్సు"**

**భారతదేశానికి మిషనరీగా ప్రయాణం :**

భారతదేశం గురించి కథలు కథలుగా విన్నా గోన్హాకు ఆ దేశమంటే ఎంతో యిష్టం కలిగింది. అనేక భాషలు, అనేక మతాలు, భారీ సంఖ్యలో ప్రజలు అంతేకాకుండా వారు పడుతున్న వేదన. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం ఆధీనంలో భారతదేశం ఉండేది. 1600 సంవత్సరం నుండి బ్రిటిష్ ఆధిపత్యం అధికమయ్యింది. 1800 సంవత్సరం చివరకు అనేక మంది విద్యావంతులైన భారతీయులు కలిసి ఒక జాతీయ ఉద్యమాన్ని ప్రారంభించారు. గోన్హాకు బెంగాల్ ప్రాంతం ఎంతో ఇష్టమైనది. భారతదేశాన్ని గూర్చి తనకు దొరికిన సమాచారాన్ని అంతా చదివింది. ఆమెకు దేవుడు భారతదేశానికి రమ్మంటున్నాడని అర్థమయ్యింది. కాని ఇంట్లో అమ్మ మరియు అక్క, సోదరుడు దీనిని సమర్థించలేదు. ఆమె యవ్వనస్తురాలైనప్పటికీ అయిదు అడుగుల ఎత్తుతో చూడటానికి చిన్న పిల్లలా ఉండేది. నలభై కేజీల బరువు కూడా ఉండేది కాదు. భారతదేశానికి మిషనరీగా వెళ్ళడం అంటే తన కుటుంబంతో పూర్తిగా వేరుపడటమే. కాని ఆమె తల్లి చివరకు విచారంగా "గోన్హా, నీవు వెళ్ళవచ్చు, నా దీవెనలు ఎల్లప్పుడూ నీకు ఉంటాయి. కాని దేవుని కొరకు, క్రీస్తు కొరకు మాత్రమే జీవించుటకు ప్రయాసపడు" అని ఆమెను దీవించింది.

1928వ సంవత్సరం సెప్టెంబర్ 26న గోన్హా భారతదేశానికి బయలుదేరింది. ఆమె ఎక్కిన రైలు యుగోస్లోవియా మీదుగా పారిస్‌కు చేరింది. ఈ మధ్యలో మరో సిస్టర్ బెటికే తోడయ్యింది. పారిస్ నుండి వారు ఐర్లాండ్ వెళ్ళే ఓడలో ప్రయాణం చేశారు. ఆ ప్రయాణంలో వారికి కొన్ని ఇంగ్లీషు పుస్తకాలు ఇవ్వబడ్డాయి. గోన్హా ఇంగ్లీషు భాషలో ప్రార్థించడం కూడా నేర్చుకుంది. 1929వ సంవత్సరం క్రిస్మస్ సమయంలో వారు సిలోన్‌కు చేరారు. ఆ తరువాత కొన్ని దినాలకు మద్రాసు చేరారు. అక్కడ ఆమె చూసిన దారిద్ర్యం ఎన్నడూ ఊహించనిది. తాటాకులతో అల్లబడిన చాపలపై కుటుంబాలు వీధులలోనే నివసిస్తున్నారు. బురదనేల మీద నివాసముంటున్నారు. వారికి ఒంటి మీద బట్టలు కూడా సరిగా లేవు. ముక్కులకు, చెవులకు ఆభరణాలు ధరించారు. భారతదేశం అంటే ఇదన్నమాట అని తన తోటి సిస్టర్ బెటికేతో అన్నది గోన్హా. జనవరి 6న వారు హుగ్లీ నది ఒడ్డునకు చేరారు. తనకిష్టమైన బెంగాల్ నేలపై అడుగుపెట్టినందుకు గోన్హా ఎంతో సంతోషించింది. 1929వ సంవత్సరం మే 24న గోన్హా మరియు బెటికేలను నన్స్‌గా అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమం డార్జిలింగ్‌లో జరిగింది. గోన్హాను సిస్టర్ మేరి థెరీసాగా బెటికేను సిస్టర్ మేరీ మగ్ధలేనే అని నామకరణం చేశారు. వారిరువురు హ్యాబిట్ అనబడే వదులు వస్త్రాన్ని ధరించి భుజాల క్రింద వరకు తెల్లటి కాలర్ ధరించాలి. తల పై తెల్లని ముసుగు ధరించి దేవదూతల వలె కనిపించసాగారు. వారికి రెండు సంవత్సరాల పాటు శిక్షణ నిచ్చారు. దైవిక సారాంశాలను జ్ఞాపకముంచుకొని బయటకు వల్లెవేయుటను అలవాటు చేసుకున్నారు. బైబిల్‌లోని చిన్న వచనములు, కీర్తనలు, పాఠాలు, త్యాగధనుల జీవిత గాథలు వంటి కథనాల కూడికే ఈ దైవిక సారాంశాలు. 1932వ సంవత్సరంలో తన కుటుంబం నుండి ఒక లేఖను అందుకున్నది సిస్టర్ థెరీసా. తన తల్లి స్కోపే నగరంలోనే ఒంటరిగా నివసిస్తున్నదని మరియు తన అక్క అగాథా సహోదరుడు లాజర్ తిరానాలో నివసిస్తున్నారని, తన తల్లి తాను చేస్తున్న పని పట్ల ఎంతో సంతోషిస్తున్నట్లుగా తెలుసుకున్నది.

ఆ దినాలలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా

భారతీయుల పోరాటం ఎంతో ఉధృతంగా జరుగుతూ ఉండేది. నాయకుడైన గాంధీని, ఇతర జాతీయ కాంగ్రెస్ నాయకులను చెరసాలలో పెట్టారు. గాంధీ యొక్క వ్యక్తిత్వం థెరీసాను ఆకట్టుకునేది. ఆయనకు కొండ మీది ప్రసంగం అంతా కంఠతా వచ్చు. "లీడ్ కైండ్లీ లైట్" అంటూ తానూ ఇష్టపడే క్రైస్తవ గీతాన్ని ఆయన తరచూ పాడుతూ వుంటారు. ఆయన ఒక బలమైన నైతిక శక్తి. ఆ దినాలలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తే కోట్లాది భారతీయులు ఆయనకు మద్దతుగా బ్రిటిష్ వారిపై తిరగబడ్డారు. ప్రపంచంలో కూడా సరియైన పరిస్థితులు లేవు. జర్మనీలో నాజీ పార్టీ నాయకుడు హిట్లర్ దుష్ట కార్యాలను జరిగిస్తూ ఉన్నాడు. పోప్ ఉండే ఇటలీ దేశంలో కూడా పరిస్థితులు సమాధానంగా లేవు. ఇటువంటి పరిస్థితులలో థెరీసా తన విధులను సక్రమంగా నిర్వర్తించకపోతే తానొక సామాన్య క్రీస్తు సేవకురాలిగా మిగిలిపోతానని అర్థం చేసుకుంది. బెంగాలీ భాషను కష్టపడి నేర్చుకుంది. ఒక బెంగాలీ స్కూల్‌లో చరిత్ర, భూగోళ శాస్త్రాలను బోధించడం ప్రారంభించారు. 1935వ సంవత్సరంలో 20 సంవత్సరాల వయస్సు వున్న సిస్టర్ థెరీసా తన బోధనలలో తీరిక లేకుండా ఉన్నప్పటికీ అనేకమంది ఇతర నన్‌లకు తమ పరీక్షలలో సహాయం చేసింది. వీటితో పాటు రోగులకు కూడా సేవలందించింది. థెరీసా తన చుట్టూ దారిద్ర్యంలో ఉన్న పేదప్రజలకు ఏవిధంగా సహాయపడాలి అని ఎల్లప్పుడూ వారి విషయమై మథనపడేది.

1939 నుండి 1944 వరకు అంతటా యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. 1945లో ఊహించని పరిణామాలు జరిగాయి అప్పుడు జరిగిన హిందూ ముస్లిం ఘర్షణలలో ఒక్క కలకత్తా నగరంలోనే వేలాదిమంది మరణించారు. ఆ సమయంలో డార్జిలింగ్‌కు సదస్సు నిమిత్తం పయనమయిన థెరీసాకు ఒక స్వరం వినిపించింది. "బీదల యొద్దకు వెళ్ళు, కాన్వెంట్‌ను విడచి పెట్టు". కాన్వెంట్ నుండి బయటకు వచ్చి అట్టడుగు వర్గాల ప్రజలతో కలసి జీవిస్తూ తన సేవలను కొనసాగించుటకు థెరీసా తన పై అధికారులకు వినతి పత్రాన్ని పంపింది.

**"నువ్వు ఇతరుల లోపాలను వెతకడం ప్రారంభిస్తే ...ఎవరినీ ప్రేమించలేవు"**

**మిషనరీస్ ఆఫ్ ఛారిటీ స్థాపన :**

థెరీసా పాట్నాలోని మెడికల్ మిషన్ సిస్టర్స్ వద్ద శిక్షణ తీసుకుంది. క్షయ వ్యాధి మరియు కుష్ఠు వ్యాధిగ్రస్తులను దగ్గర నుండి చూసారు. అలా పరిశీలించడమే కాకుండా ఆ వ్యాధిగ్రస్తులకు సేవచేయడం ప్రారంభించారు. మరణించే స్థితిలో ఉండే అనేకులను చేతులు పట్టుకొని వారిని ఓదార్చేది. రోగి దగ్గర లేనప్పుడు వారి పరుపులు మార్చడం, రోగులకు స్నానం చేయించడం, ఇంజెక్షన్లు చేయడం ఆమె నేర్చుకున్నారు. స్త్రీలకు ప్రసవ సమయంలో కూడా ఆమె సహాయం చేసేవారు.

1948వ సంవత్సరం డిసెంబర్ 8వ తారీఖున తిరిగి కలకత్తా చేరుకున్నారు. తన చుట్టూ ప్రక్కన గల మురికి గుడిసెలలో నుండి 5గురు పిల్లలను తీసికొని వారికి పెరెల్ లేక ప్రక్కన గల ఖాళీ స్థలంలో చదువు నేర్పడం ప్రారంభించారు. కొద్ది రోజులలోనే ఆ బిడ్డలు ఆమె కొరకు ప్రతిరోజూ ఎదురు చూడటం ఆరంభించారు. తమను తాము పరిశుభ్రంగా ఉంచుకోవడం వారికి నేర్పారు. పరిశుభ్రత, అక్షరాభ్యాసంతో పాటు మంచి అలవాట్లు, మత విషయాలను కూడా వారికి బోధించారు. ఊహించని రీతిలో కొందరు ఆమెకు సహాయం చేయడం ప్రారంభించారు, కొందరు ఆహారం, సబ్బులు, పాలు మొదలైనవి తెచ్చి ఇవ్వసాగారు. త్వరలోనే 35 మంది పిల్లలు చేరారు. కొన్ని దినాల తరువాత కలకత్తా కార్పోరేషన్ నుండి నిధుల కొరకు దరఖాస్తు చేసుకోమని కొందరు సలహా ఇచ్చారు. కాని ప్రభుత్వ సహాయంతో కాకుండా స్వచ్ఛందంగానే సేవ చేయాలని విశ్వాసంతో అడుగు ముందుకేశారు. ఆ తరువాత ఒక ఉచిత క్లినిక్‌ను కూడా ఆమె ప్రారంభించారు. తరువాతి దినాలలో కలకత్తాలోని ఇరుకైన ప్రాంతంలో గోమ్స్ అనే భారత సంతతి వారికి చెందిన వారు తమ గృహాన్ని థెరీసా సేవల నిమిత్తమై ఉచితంగా ఇచ్చారు. ఆమెతో పాటు సహకరించుడానికి మరో ఇద్దరు సిస్టర్లు ముందుకు వచ్చారు. "సంతోషంతో మీ సేవలను అందివ్వండి" అని థెరీసా పదే పదే వేడుకునేవారు. మనుష్యులకు సహాయం చేస్తే యేసుకు సహాయం చేసినట్లే అని ఆమె ఎల్లపుడూ జ్ఞాపకం చేసుకుంటారు.

థెరీసా ఒక చక్కని క్రమశిక్షణ గల ప్రణాళికను తన వసతి గృహంలో అనుసరించేవారు. ఎప్పుడు ప్రార్థించాలి? తినాలి? ఇంటి నుండి బయటకు వెళ్ళాలి? మొదలగు పనివేళల కొరకు గంటను మ్రోగించేవారు. 1950 సంవత్సరాని కల్లా మిషనరీస్ ఆఫ్ చారిటీస్, కలకత్తా డయాసిస్ నందు ఒక చాపెల్

ప్రారంభమయ్యింది. 1952లో 'నిర్మల్ హృదయ్' ను ప్రారంభించారు. ఆ వసతి గృహంలో అందరూ ఆమెను 'మదర్' గా సంభోదించేవారు. మరణావస్థలో ఉన్న పేదలను సిస్టర్లు మాత్రమే కాకుండా ఆరోగ్య విభాగం వారు కూడా నిర్మల్ హృదయ్‌కు తీసుకొని రాసాగారు. అనేకులు దానిని 'చనిపోవుచున్న వారికి ఆశ్రయ గృహము' అని పిలువసాగారు. చనిపోతున్న వారిని ఆఖరు క్షణాలలో క్రైస్తవులుగా మారుస్తున్నారని పుకార్లు వచ్చాయి. కాని థెరీసా ఏ ఒక్కరికీ జవాబు నిచ్చేవారు కాదు. చిరునవ్వుతో "దేవుడు మిమ్మును కాపాడతాడు, ఆయన మిమ్మును ప్రేమిస్తున్నాడు" అని మాత్రమే పలికేవారు.

1961వ సంవత్సరానికంతా 130 మంది సిస్టర్లు సేవలో ఉన్నారు. బెంగాల్‌లోని అసాన్సోల్ నందు కుష్ట సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. 1962వ సంవత్సరంలో మహారాష్ట్ర ప్రాంతంలో మరొక సేవా సదనాన్ని ప్రారంభించారు. ఆ సంవత్సరం సెప్టెంబర్ నెలలో ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ థెరీసాను రాష్ట్రపతి భవన్‌కు ఆహ్వానించారు. 1984 సంవత్సరానికంతా 270 హౌస్‌లలో 2,400 మంది సిస్టర్లు 70 హౌస్‌లలో 500 మంది బ్రదర్లు పరిచర్యలో ఉన్నారు. వారితో పనిచేసే కొ-వర్కర్ల సంఖ్య లక్షకు మించే ఉంటుంది. పీడిత ప్రజలు, వ్యభిచారులు, ఎయిడ్స్ బాధితులు వంటి వారికి నూతన సేవలు ఆరంభించారు. 1996లో థెరీసా గుండెపోటు బారిన పడ్డారు. కాని ఆమె అనారోగ్యము నుండి కోలుకొని తిరిగి తన సేవా కార్యక్రమాలను కొనసాగించారు. 1997వ సంవత్సరం సెప్టెంబర్ 5న ఉదయకాలపు ఆరాధనకు హాజరయిన థెరీసా తీవ్ర గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు.

**ప్రతివాళ్ళు గొప్ప సేవలు చెయ్యలేకపోవచ్చు**
**కాని చేసిన చిన్న సేవ గొప్పగా ఉండాలి**
**మనిషిని పట్టి పీడించే పెద్ద వ్యాధి కుష్ఠు**
**రోగమో, క్షయనో కాదు**
**తాను ఎవ్వరికీ అక్కర్లేదనే భావనే !**

**ముగింపు :**

మదర్ థెరీసా 1979వ సంవత్సరంలో నోబుల్ బహుమతితో సహా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులను తన సేవలకుగాను అందుకున్నారు. ఒక ఆశ్రయ గృహము, ఒక అనాథ ఆశ్రయము, ఒక కుష్ఠు రోగుల కాలనీ, వివిధ వైద్య కేంద్రాలు, లెక్కించలేని సంఖ్యలో నిరాశ్రయులకు ఆశ్రయాలు భారత దేశం అంతటా మరియు అంతర్జాతీయంగా స్థాపించబడ్డాయి. ఆమె చిన్న రూపం ప్రపంచవ్యాప్తంగా కనికరానికి మారుపేరుగా నిలిచిపోయింది. అభాగ్యులు అన్నివిధాలా బలపరచబడి గుర్తింపు పొందాలని ప్రత్యేకించి యేసు ప్రేమతో నింపబడి శక్తి పొందాలని మదర్ థెరీసా వారిని వెదుకుతూ వెళ్లి తన సేవలను అందించారు. ఆల్బేనియాకు చెందిన ఈ చిన్న పుష్పం భారతదేశం అంతటా తన సేవా పరిమళాలను వెదజల్లింది. క్రీస్తు ప్రేమకు చిహ్నంగా ప్రజల హృదయాలలో నిలిచిపోయింది.

(పై వ్యాసము శామ్ వెల్మాన్ రచించిన 'మదర్ థెరీసా – మిషనరీ ఆఫ్ ఛారిటీ' అను పుస్తకము మరియు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)

– సిస్టర్ రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.

# వార్తలు

1. చౌటుప్పల్ మండలం మల్కాపురంలో ఏర్పాటు చేయనున్న హరిత పరిశ్రమల పార్కులో రూ.1550కోట్ల పెట్టుబడులతో 450 పరిశ్రమలు ఏర్పాటవుతాయని టి.యస్.ఐ.ఐ.సి. ఛైర్మన్ జి. బాలమల్లు తెలిపినారు.

2. రైతులకు వ్యవసాయ అవసరాల కోసం రూపొందించిన 'రైతుయంత్ర' యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ తెలియజేసారు.

3. అర్జెంటీనా అధ్యక్షుడిగా ఆల్బెర్టో ఫెర్నాండెజ్ ఎన్నికయ్యారు. ప్రపంచంలో అత్యధిక ద్రవ్యోల్బణం, మూడొంతుల మంది ప్రజలు పేదరికంలో ఉన్న దేశం అర్జెంటీనా. అర్జెంటీనా చరిత్రలో నిలిచిపోవడానికి ఫెర్నాండేజ్‌కు ఇది సువర్ణ అవకాశం.

4. ఆర్టీసీ యాజమాన్యానికి, కార్మిక సంఘాల నాయకులకు మధ్య జరిగిన చర్చలు అసంపూర్తిగా ముగిసాయి.

5. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (BBCI)కు అధ్యక్షులుగా మాజీ క్రికెటర్ మరియు కెప్టెన్ అయిన సౌరవ్ గంగూలీ ఎన్నికయ్యారు.

6. తెలంగాణా రాష్ట్ర విద్యుత్ శాఖలో 3025 జూనియర్ లైన్‌మెన్, జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్, జూనియర్ పర్సనల్ ఆఫీసరు ఉద్యోగులకు ప్రకటన వెలువడింది.



# కళాశాల కేంద్రాలు Vs కళాశాలల సంఖ్య (College Centres Vs No. of Colleges)

చాలాసార్లు మనం ఇయు, ఇజిఎఫ్‌ల నుండి జిల్లా కో ఆర్డినేటర్‌కు, జిల్లా కో ఆర్డినేటర్ నుండి రీజనల్ కో ఆర్డినేటర్‌కు, రీజనల్ కో ఆర్డినేటర్ నుండి రాష్ట్రానికి పరిచర్య సమాచారాన్ని ఇచ్చేటప్పుడు 'కళాశాల కేంద్రాలు' (College Centres) మరియు 'కళాశాలలు' (Colleges)కు మధ్య ఉన్న తేడాను గుర్తించలేకపోతున్నాము. ఉదాహరణకు ఒక జిల్లాలో ఉన్న కళాశాల కేంద్రాలను (College Centres) గురించి అడిగితే అక్కడ ఉన్న కళాశాలల సంఖ్యకు (No. of Colleges) సంబంధించిన సమాచారం ఇస్తున్నాము. దీని వలన మన రాష్ట్రంలో ఎన్ని 'కళాశాల కేంద్రాలు' (College Centres) ఉన్నాయి, ఎక్కడెక్కడ పరిచర్య జరుగుతుంది మరియు ఏఏ ప్రదేశాలను ఇంకా రీచ్ కావలసి ఉంది అనే విషయాలు సరిగా తెలియడం లేదు.

అలాగే జూనియర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల కేంద్రాలు, యూనివర్సిటీ కేంద్రాల మధ్య పయనీరింగ్ సెంటర్స్, కాంటాక్ట్ సెంటర్స్, ఔట్ రీచ్ సెంటర్స్ మధ్య, ఇయు, ఐసిఇయుల మధ్య, ఫంక్షనల్, ప్రొవిజనల్ మరియు అఫిలియేటెడ్ ఇయులు/ఐసిఇయుల మధ్య తేడాను గుర్తించలేకపోతున్నాం.

కాబట్టి వీటి మధ్య తేడాను గుర్తించి, సరైన విధంగా వాడడానికి, అర్థవంతంగా సమాచారాన్ని తెలియజేయడానికి ప్రయత్నం చేద్దాం.

College : An educational institution for providing higher education or specialised proffessional or Vocational training.

ఉదా ॥ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల.

**కళాశాల కేంద్రం :**

ఏదైనా నగరము లేదా పట్టణము, దానిలో ఒకటి లేక అంతకంటే ఎక్కువ కళాశాలలు ఉండి క్రీస్తు సువార్తను ప్రకటించవలసిన అవసరం ఉంటే దానిని కళాశాల కేంద్రం (College Centres) అంటారు. కళాశాల కేంద్రం అనేది కళాశాల లేక కళాశాలలు వున్న ఒక ప్రదేశము. అంతేకానీ అది ఒక కళాశాల కాదు.

ఉదా॥ జూనియర్ కళాశాల కేంద్రము లేక డిగ్రీ కళాశాల కేంద్రము లేక పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల కేంద్రము.

1. **జూనియర్ కళాశాల కేంద్రము** (Junior College Centre): ఒక ప్రదేశములో ఇంటర్ మీడియేట్ వరకు కళాశాల / కళాశాలలు ఉంటే ఆ ప్రదేశాన్ని జూనియర్ కళాశాల కేంద్రము అంటారు.

**2. డిగ్రీ కళాశాల కేంద్రము** (Degree College Centre):

ఒక ప్రదేశములో డిగ్రీ వరకు కళాశాల / కళాశాలలు ఉంటే ఆ ప్రదేశాన్ని డిగ్రీ కళాశాల కేంద్రము అంటారు. (జూనియర్ కళాశాల ఉన్నప్పటికీ)

**3. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కళాశాల కేంద్రము** (PG College Centre):

ఒక ప్రదేశములో పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు కళాశాల / కళాశాలలు ఉంటే ఆ ప్రదేశాన్ని పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాల కేంద్రము అంటారు. (జూనియర్, డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ)

**4. విశ్వవిద్యాలయ కేంద్రము** (University Centre):

ఒక ప్రదేశములో విశ్వవిద్యాలయం (University) ఉంటే ఆ ప్రదేశాన్ని విశ్వవిద్యాలయ కేంద్రము (University Centre) అంటారు. (అక్కడ జూనియర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలు ఉన్నప్పటికీ)

**5. పయనీరింగ్ కేంద్రము** (Pioneering Centre):

ఒక ప్రదేశములో బైబిల్ స్టడీస్ మరియు విద్యార్థి సాక్ష్యం లేకుండా కొద్దిమంది విశ్వాస విద్యార్థులు / గ్రాడ్యుయేట్లు ఉంటే దానిని పయనీరింగ్ కేంద్రము (Pioneering Centre) అంటారు.

**6. ఔట్‌రీచ్ కేంద్రము** (Outreach Centre):

ఒక ప్రదేశములో విశ్వాస విద్యార్థులు / గ్రాడ్యుయేట్లు ఎవరూ లేనప్పుడు, దగ్గరలో ఉన్న ఇయు/ఇజిఎఫ్ వారు వచ్చి పరిచర్యను ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తుంటే ఆ ప్రదేశాన్ని ఔట్ రీచ్ కేంద్రము (Out reach Centre) అంటారు.

**7. కాంటాక్ట్ కేంద్రము** (Contact Centre):

ఒక ప్రదేశములో విశ్వాసుల బైబిల్ పఠనము (Believers Bible Study) క్రమంగా జరుగుతూ, విద్యార్థి సాక్ష్యాన్ని లేవనెత్తుతూ, యుఇయస్ఐ యొక్క నాలుగు లక్ష్యాలను నెరవేరుస్తున్నప్పటికి అక్కడ విద్యార్థి కమిటీ (Student Committee) లేకపోతే దానిని కాంటాక్ట్

కేంద్రము (Contact Centre) అంటారు.

**8. ఇవాంజెలికల్ యూనియన్** (Evangelical Union) EU :

ఏదైనా కళాశాల కేంద్రములో ఒక కళాశాలకే విద్యార్థి పరిచర్య పరిమితమైతే దానిని ఇవాంజెలికల్ యూనియన్ (EU) అంటారు.

**9. అంతర్ కళాశాలల సౌవార్తిక సమాఖ్య** (Inter Collegiate Evangelical Union) ICEU :

ఏదైనా కళాశాల కేంద్రములో ఒకటి కంటే ఎక్కువ కళాశాలల మధ్య పరిచర్య జరుగుతుంటే దానిని అంతర్ కళాశాలల సౌవార్తిక సమాఖ్య (Inter Collegiate Evangelical Union) ICEU అంటారు.

**10. ఫంక్షనల్ ఇయు/ఐ.సి.ఇ.యు** (Functional EU/ICEU):

ఒక ప్రదేశములో విశ్వాసుల బైబిల్ పఠనము (Believers Bible Study) క్రమంగా జరుగుతూ, విద్యార్థి సాక్ష్యాన్ని లేవనెత్తుతూ, యుఇయస్ఐ నాలుగు లక్ష్యాలను నెరవేర్చుచూ, విద్యార్థి కమిటీ కలిగి యుఇయస్ఐ/యుఇయస్ఐ-టియస్ తో అనుబంధం కలిగి లేనట్లయితే దానిని ఫంక్షనల్ ఇయు/ఇజిఎఫ్ అంటారు.

**11. ప్రొవిజనల్ ఇయు/ఐసిఇయు** (Provisional EU/ICEU):

ఒక ప్రదేశములో విద్యార్థి సాక్షి గుంపు ఉండి బైబిల్ పఠన (Bible Study) కార్యక్రమములు (Programmes) క్రమంగా జరుగుతూ యుఇయస్ఐ నాలుగు లక్ష్యాలను నెరవేర్చడంతోపాటు విద్యార్థి కమిటీ (Student Committee) కలిగి ఉండి, యుఇయస్ఐ/యుఇయస్ఐ -టియస్‌తో అనుబంధం కొరకు దరఖాస్తు చేసుకొని ఒక సంవత్సరం ప్రొవిజనల్ అఫిలియేషన్ (Provisional Affiliation) పొందిన్నట్లయితే దానిని ప్రొవిజనల్ ఇయు/ఐసిఇయు (Provisional EU/ICEU) అంటారు.

**12. అఫిలియేటెడ్ ఇయు/ఐసిఇయు** (Affiliated EU/ICEU):

ఒక ప్రదేశంలో విద్యార్థి సాక్షి గుంపు ఉండి బైబిల్ పఠన (Bible Study) కార్యక్రమములు (Programmes) క్రమంగా జరుగుతూ యుఇయస్ఐ నాలుగు లక్ష్యాలను నెరవేర్చడంతోపాటు విద్యార్థి కమిటీ (Student Committee) కలిగి ఉండి, యుఇయస్ఐ/యుఇయస్ఐ -టియస్‌తో అనుబంధం కొరకు దరఖాస్తు చేసుకొని ప్రొవిజనల్ అఫిలియేషన్ (Provisional Affiliation) కలిగి ఉండి ఒక సంవత్సరం తరువాత పొందుకొనే స్థాయి (Status)ని అఫిలియేటెడ్ ఇయు/ఐసిఇయు (Affiliated EU/ICEU) అంటారు.

**- సహో. యు. జోసెఫ్,** యన్.టి.పి.సి, రామగుండం.

**విద్యార్థులు కళాశాల ప్రాంగణాలలో, గ్రాడ్యుయేట్లు ఉద్యోగ ప్రదేశంలో సాక్ష్యాన్ని లేపడం**

గురించి మంచి అవగాహన ఉంటుంది. కళాశాలల్లో జరిగే చర్చలు, విద్యాసంబంధ అంశాల గురించి మంచి పట్టు ఉంటుంది.

3. వారి వారి సబ్జెక్ట్స్‌లో నిపుణులుగా ఉండి, నాయకులుగా విద్యార్థులకు స్ఫూర్తిని, పురికొల్పును ఇవ్వగలరు.

4. ఇ.యు బైబిల్ స్టడీస్‌కు, ప్రోగ్రాములకు హాజరుకాక పోయినా, విద్యార్థులకు అందుబాటులో ఉండి, మంచి సలహాదారులుగా పనిచేయగలరు.

5. విద్యార్థులకు సాంప్రదాయకమైన బోధ కాక, విద్యార్థులే తమ సొంత జవాబులు వెతుక్కొనేలా, పురికొల్పి, విశ్లేషణతో కూడిన బోధనివ్వాలి.

6. కేవలం ఉద్యోగానికే పరిమితం కాకుండా వారి పరిజ్ఞానాన్ని, క్రైస్తవ విశ్వాసానికి సంబంధం చూపి, సమాజ క్షేమాభివృద్ధికి తోడ్పడినప్పుడు, ఉప్పుగా, వెలుగుగా జీవించగలరు.

**- సహో. బి.జె. లాజరస్, హైదరాబాద్.**

(వీరు గతంలో యు.ఇ.యస్.ఐ - ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా రెండు పర్యాయములు బాధ్యతలు నిర్వహించారు. జోనల్ సెక్రటరీగా పదవీ విరమణ చేసారు.)

**District Program for Students**

Upcoming Programs 2019-2020

**Theme : A Gleaming Girl**

Acts 24:16

Objective : To Strengthen Students Spiritually to Shine for the Lord

Practical Talks : Priority Setting, Spiritual Growth

Devotions : Accountability, Owning The Ministry



7th November

'THE WORLD

STUDENT DAY'

# Book Review

Library / – లైబ్రరీ



Title: **The 5 love languages**
Author: **Dr. Gary Chapman**
Publisher: **Good Shepherd**
Cost: **Rs 225/-** Pages**: 202**

**Wedding ceremony** lasts 2 hours but honeymoon usually lasts 12 days to 12 months**.** Immediately after marriage, couples go out for honeymoon to explore and to know each other intimately. They often choose destinations considered exotic or romantic. They plan, spend and cherish those sweet memories. But sooner or later they struggle to express themselves as if their emotional tank is dried up completely. All those beautiful hugs, holding of hands, listening and speaking to each other, praises, acts of kindness, surprising gifts, time for each other seem to evaporate in no time.

**Need to be loved** is the primary emotional need of all human beings and it is the centre of married life. No one can live in isolation. But sadly many couples live in isolation even under one roof . Many married couples irrespective of their years of togetherness find it difficult to express their love to their spouses. Frustrations, fears, harsh words, critical spirit, conflicts have replaced joy, trust, intimacy and the concept of one flesh is missing in marriage. What is killing this beautiful relation? what is draining this emotional tank? Stressful career? Demand to climb up the ladder? Children? or unable to express the right language of love?

**Dr. Gary Chapman** hits at the right spot, the primary love language. He broadly classifies love languages that satisfies the deep emotional needs in a married couples as **words of affirmation, quality time, receiving gifts, acts of service and physical touch**. He writes exhaustively on each of these five love languages and challenges us to identify the primary love language of our spouses. When we speak that primary love language we rediscover the freshness, warmth, intimacy oneness and true love that lasts forever.

**This international** bestseller " the 5 love languages " has brought back millions of marriages on track as couples understood each others primary love language and enjoyed life to the fullest.

**Dr. Gary Chapman** is the director of Marriage and Family Life consultant .Inc.

He travels around the world and his radio programs air on more than 200 stations. His other books include Love is a verb, the marriage you've always wanted and Desperate Marriages. This exciting practical book is available at our state office.

**Sudhir gaddam**






- Mr. Katta Ravi Kumar,Staff



# Armoor- Focus Area

## GENERAL INFORMATION :

Nature of the Centre : PG Centre
Nature of the EU : Contact Center
Total Student Population : 17000
Number of Colleges : 22,
PG Colleges : 2
Degree Colleges : 7
Engineering College :1
Junior Colleges : 7
Polytechnic College :1
D.Ed College :1
Vocational College & ITI Colleges : 3

## EU/EGF information: EU- information:

No. of Believing students : 2 boys, 2 girls
No. of believing students with UESI vision : nil
No. of students attended ECamp : 6 boys, 2 girls
No. of girls contacts : 15
No. of EBS cells : 1 boys(on every Thursday)
No. of EBS cells : 1 girls(on every Sunday)

## EGF- INFORMATION:

Staff family -1
Single male graduates-4
New members who are attending EGF bible study -5
EGF bible study : on every Tuesday.
EGF Contribution to UESI-TS :Rs. 7000/-

## STRENGTHS:

- Christian populated area.
- Interested students group in TSWRJC- boys.
- Good opening in Integrated girls hostel where 15 to 20 FOF attends EBS.
- Good cooperation from local Churches.

## WEAKNESSES:

- Settlement of single graduates.
- Most of the students dream to go Abroad to work.
- Early marriages and broken family back ground of students.
- Planning is good and failure in implementation.

## OPPORTUNITIES:

- Personal level ministry can be adopted.
- Can reach out local students.
- Can raise prayer support from local Churches and Christians.
- Openings for more Prayer Walks & Prayer cells.
- Venues to organize programs.

## THREATS:

- Opposition from fundamental groups.
- Misunderstanding UESI ministry by few local Churches.

**Praising Points:**


1. For God's faithfulness to restart EGF bible study and boys -EBS.
2. For 6 boys and 2 girls who attended Evangelistic camps.
3. For regular prayer walks by local graduates and Nizamabad Pioneering cell.
4. For good support from EGF of Nizamabad Zone-1.
5. For Base shifting of Staff family.
6. For God's faithfulness in Staff family (Br.Ravi&Sis.Aruna) when they were going through difficult and anxious movements due to the health and demise of Ravi's father.

**Prayer Points:**

1. For the spiritual growth of new students and graduates.
2. For new graduate families.
3. To reach out local students and to get new student contacts.
4. To reach Kshatriya Engineering college, Narendra PG College &Vijetha PG college.
5. To reach out Satya Vocational college students where many students study to go Foreign countries.
6. For oneness and Unity among local Christians.
7. For the real conversion of girls who are attending EBS and are FOF.

PUZZLE

# నవంబర్ పజిల్ - జెఫన్యా (1-3 అధ్యాయములు)



అడ్డం:

3. జెఫన్యా తండ్రి పేరేమిటి?

4. నిర్జనముగా పాడయ్యే ప్రదేశం ఏది?

5. జెఫన్యాకు సమకాలీనుడైన ప్రవక్త ఎవరు?

6. ప్రభువు దినమున ఎక్కడ రోదనశబ్దము వినబడును?

7. ఖడ్గము చేత హతమయ్యే ప్రజలు ఎవరు?

నిలువు:

1. జెఫన్యా ప్రవక్తగా ఉన్న సమయంలో యూదాను పరిపాలించిన రాజు ఎవరు?

2. స్త్రీలకు బహు ప్రియమైనవి, దేవుని ఉగ్రత దినమున ప్రజలను విడిపించలేకపోయేవి ఏమిటి?

6. ప్రభువు దినమును బట్టి అంగలార్చవలసిన నివాసులు ఎవరు?

8. భ్రష్టమైన పట్టణము యొక్క ప్రవక్తలు ఎటువంటివారు?

9. సొదొమ గొమొఱ్ఱా వలె నాశనమయ్యే దేశాలేవి?

– సహోదరి త్రివేణి శ్రీను, రామాంతపూర్

## అక్టోబర్'19 పజిల్ జవాబులు

**అడ్డం:**

2. నిష్కళంకము (1:13)
5. అంజూర, ద్రాక్ష, ఒలీవ (3:17)
8. రాళ్ళు దూలములు (2:1)
9. పలక (2:2)

**నిలువు:**

1. ధర్మశాస్త్రము (1:4)
3. కల్దీయులు (1:6)
4. ప్రవక్త
6. రక్షణ కర్త (3:18)
7. వల (1:16)

**విజేతలు :**

1. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి, 2. శ్రీజ రాజురెడ్డి, సంగారెడ్డి, 3. ప్రియా శశికిరణ్, యల్.బి నగర్

## Brief Report of CT - FAMILY CONFERENCE

Dear Brother In Christ ,

Praise the Lord ! Central Telangana Regional Family conference held on 18th Oct to 20th october 2019 successfully done by GOD'S grace. The attended families 50 were richly benefited by the conference,many young families were strengthened through this conference.

Thanking you. In His Service

B.DEVARAJU, UESI-TS, Central Talangana Regional Co ordinator



# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**యెహోవా నాకు చేసిన ఉపకారములన్నిటికి నేనాయనకేమి చెల్లించుదును? (కీర్తన 116:12)**

ప్రియమైన **UESI - TS** సభ్యులందరికి ప్రభుక్రీస్తు నామములో శుభములు.

మన రాష్ట్ర ఆర్థిక అవసరాల గురించి ప్రార్థిస్తున్న అందరికి, ఉన్న కొరతను (రూ. 1,84,808) దృష్టిలో పెట్టుకొని స్పందిస్తున్న ప్రతి ఒక్కరికి వందనములు. ప్రస్తుతము రూ. 63,000 కొరత వున్నది. దేవుని చిత్తమైతే ఈ మాసములో ఉన్న కొరత అంతా తీరునట్లు ఎడతెగక ప్రార్థించుదాము.

దావీదు కీర్తనలలో చెప్పబడినట్లు గొప్ప దేవుడు మనకు చేసిన మేళ్ళకు నిజముగా ఏమి చెల్లించగలము! ఎంతో ధనవంతుడైన దేవుడు మనకొరకు ఒక దరిద్రునిగా మారిన దానికి ఏమి చెల్లించగలము? మనము చేసిన పాపములకు ప్రతిగా ఆయన పొందిన శిక్షకు ఏమి చెల్లించగలము? ఆయన త్యాగానికి, ఆయన కార్చిన ప్రతి రక్తపు బొట్టుకు ప్రతిగా ఏమి చెల్లించగలము? ఆయనతో పాటు నిత్యత్వములో ఉండడానికి మనకు ఇచ్చిన అవకాశానికి ఏమి చెల్లించగలము. అంతే కాకుండా ఈ లోకములో మనకిస్తున్న కాపుదలకు, ఆరోగ్యమునకు, సంపాదించుకోవడానికి కావలసిన సామర్థ్యమును, అనుదిన ఆహారమును, ఇలా లెక్కింపలేని మేళ్ళను చేస్తున్న ఆ గొప్ప దేవునికి నిజముగా ఏమి చెల్లించగలము? ఎన్నో చేసున్న దేవునికి మరియు ఆయన మనలను నమ్మి అప్పగించిన పరిచర్యకు మన వంతుగా ఏమి చేస్తున్నాము అనేది ప్రతిఒక్కరము ఆలోచిద్దాము. అనేక అవసరాలు మన మధ్యకు తేబడినప్పుడు ఎలా ప్రార్థిస్తున్నాము, స్పందిస్తున్నాము అనేది ఒకసారి గమనిద్దాము.

**స్తుతించండి:**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి.
2. ఇప్పటివరకు ఉన్న కొరతలో రూ. 1,25,808 తీర్చబడిన దాన్ని బట్టి.
3. **UESI -TS TRICON** అకౌంట్‌ను **SBI** బ్యాంకులో రిఓపెన్‌చేయబడినదాన్ని బట్టి

**ప్రార్థించండి:**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు, నూతన బడ్జెట్‌కు తగిన విధముగా అన్ని **EU, EGF** లు స్పందించులాగున.
2. ఇంకా మిగిలివున్న కొరత రూ. 63,000 కొరకు.
3. మన ప్రియమైన స్టాఫ్‌కు క్రిస్మస్ గిఫ్ట్ ఇవ్వడానికి అవసరమైన రూ. 1,65,000 కొరకు.
4. స్టడీ సెంటర్ 2nd & 3rd Phase నిర్మాణ పనులు మరల మొదలుపెట్టులాగున మరియు పూర్తి చేయడానికి అవసరమైన రూ. 62,00,000 గురించి.

**ప్రశ్న:** రానున్న మాసములో ఎన్నో క్రిస్మస్ ప్రోగ్రామ్స్, గాస్పెల్ ప్రోగ్రామ్స్ ఉన్నాయి! ఫైనాన్స్ ఎలా మేనేజ్ చేయాలి?

**జవాబు:** ముందుగా స్టేట్‌కు మరియు నేషన్‌కు పంపించవలసిన అమౌంట్స్‌ని వేరుచేసి, లోకల్ ప్రోగ్రామ్స్‌కు అవసరమైన వాటికి ప్రత్యేకముగా మొబిలైజ్ చేయాలి లేకపోతే స్టాఫ్ జీతములు ప్రభావితము అవుతాయి.

ఇట్లు,
క్రీస్తులోనీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| October'19 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 649,556 | Field Staff Salaries | 422,322 |
| Staff Support | 62,500 | Office Staff Salaries | 80,039 |
| UESI | 162,300 | Missionary Upholders Trust | 7,200 |
| | | Office Rent | 12,800 |
| Deficit | 63,722 | Repairs & Maintenance | 9,609 |
| | | Staff Training | 15,000 |
| | | UESI | 187,300 |
| | | Bihar | 16,000 |
| | | NEGF | 3,000 |
| | | Previous Month's Deficit | 184,808 |
| Total | 938,078 | Total | 938,078 |

# సహవాసంలో కరువైన ప్రేమ



దేవుని ప్రేమ మనిషికి – గొప్పవరం
దేవునికి, మనిషికి మధ్య – అనుబంధం
దేవునిచే ప్రేమించబడడం – ఒక భాగ్యం
ద్వేషించినా ప్రేమించడం – దేవుని నైజం
నీ వాత్సల్యతకు తీర్చలేను – నీ రుణం

ప్రేమలేకుంటే బ్రతుకలేదు – నేటితరం
అందుకే ప్రేమించాలి అంటుంది – యువతరం
ఆ ప్రేమే మా ఊపిరి అంటుంది – భావితరం
ప్రేమించకపోతే చావే అంటుంది – నవతరం

తల్లిదండ్రులు, కన్నబిడ్డలు, భార్యభర్తలు
బంధువులు, స్నేహితుల మధ్య మధురంగా
ఉండాల్సిన ప్రేమ చేదు అవుతుంది ఎందుకు?
మారని క్రీస్తు ప్రేమను ప్రకటించేదెవరు?

ఆ తరం ఈ తరం – సృషికర్త ఒక్కడే
వయస్సులో హెచ్చుతగ్గులున్నా – రక్షణ ఒక్కటే
ఆలోచనలు, అభిప్రాయాలు తేడావున్నా – పిలుపు ఒక్కటే
ఏ తరం వారైనా పరిశుద్ధాత్ముని – కార్యం ఒక్కటే

తరం తరం గతించినా తరగని – ప్రేమ
నిరంతరం తరగక నిలిచియుండే – ప్రేమ
షరతులులేని, పవిత్రమైన – ప్రేమ
సిలువలో ప్రాణం నలుగుతున్నా ఆగని ప్రేమ – దేవుని ప్రేమ

విలువైన ప్రేమను పొందిన సహవాసంలో – కరువైన ప్రేమ
సహనం, ఐక్యత, నాయకత్వానికి ప్రోత్సాహం – కరువైంది
నశించే విద్యార్థుల కోసం హృదయభారం – కరువైంది
అలనాటి తొలిప్రేమ ఆవిరైపోయింది

దేవా! పూర్ణ హృదయం, మనస్సు, శక్తి, వివేకంతో నిన్ను ప్రేమించుట – నేర్పించు
నీ ఆజ్ఞకు కట్టుబడి, ఆత్మఫలాన్ని అభ్యసించుట – నేర్పించు
దైవ ప్రేమను పట్టుదలతో సాధనచేయుట – నేర్పించు
మంచి సమరయుని వలె త్యాగపూరిత జీవనశైలి – నేర్పించు

అనుభవం, జ్ఞానం, విశ్వాసం ఉండి ప్రేమలేకపోతే నేను వ్యర్థుడను
సహవాసంలో నీ శ్రేష్ఠమైన ప్రేమను అర్థంచేసుకొని
నీ ప్రేమకు ప్రతిస్పందించే హృదయంతో
ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుట మాకు నేర్పించు ప్రభువా!

– సహోదరి. బ్యూలా హరిబాబు కత్తి, వరంగల్

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.